ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 18, మే 2026 | 16 పేజీలు

## ప్రభుత్వంపై యుద్ధానికి

# సిద్ధమైన వివోఏలు..

జిల్లాలో 18 వేల మంది సమ్మెకు వెళ్లనున్న వైనం...

చాలీచాలని జీతాలతో జీవితాలు అడుగంటి పోయాయని ఆవేదన

అర్హులైన వివో ఏ లకు సీసీలుగా పదోన్నత కల్పించాలి...

వెట్టి చాకిరి చేసి రోగాలు పాలవుతున్నామని ఆందోళన

వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ డిమాండ్

నేటి నుంచి జిల్లాలో సమ్మెబాట ...

2లో

చింతకాని ప్రభాతవార్త మహిళలని కోటీశ్వరులు గా చేయాలనే ప్రభుత్వ లక్ష్యం దేవుడేరుగు కానీ కనీసం వేతనం ఇవ్వకుండా వేట్టి చాకిరి చేపించుకుంటూ నానా అవస్థలు పేడుతున్నరని కనీసం పట్టించుకునే నాథుడు లేడని ప్రభుత్వంపై యుద్ధానికి వివోఏలు సిద్ధమయ్యారు రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ సేర్ఫ్ లో పనిచేస్తున్న వివోఏలు తమ హక్కుల సాధనకై నేటి నుండి సమ్మెబాట పట్టానున్నారు జిల్లాలో ఐకేపి డిఆర్డిఏ సేర్ఫ్ ద్వారా గ్రామ సమాక్యలో గ్రామదీపిక లుగా 18 వేలమంది పనిచేస్తున్నారు.

## అన్నదాతల రెక్కల కష్టాన్ని.. అక్రమంగా



# దోచేశారు...?

ధాన్యం,కొనుగోళ్లలో మిల్లర్ల అడ్డగోలు దోపిడీ...?

మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారుల అక్రమాలరాజ్యం..?

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..?

మార్క్ఫెడ్ నిబంధనలకు పాతర..?

2లో

కొణిజర్ల మే 17ప్రభాత వార్త : అన్నదాత రెక్కల కష్టంతో పండించిన పంటను కొందరు మిల్లర్లు అక్రమంగా దోచేశారని,బండెడు చాకిరి, అవస్థలకోర్చి పంటలు పండించినా అప్పులు మిగిలి, బతుకు భారమై దగా పడ్డ దుస్థితి నేడు రైతన్నలకు దాపరించింది.. కాగా అటు ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని హామీ ఇచ్చినా.. ఆ మేరకు రైతులు తమ పంటను మార్కెపెడ్,సివిల్ సప్లై ఆధ్వర్యంలో

## నిర్లక్ష్యం మాటున

# నీలి నీడలెన్నో...!

అసువులు బాసిన జనులెందరు...?

విగ్రహాలు మాత్రమే ఆర్ అండ్ బి పరిధా....!

ఆక్రమణలు ఆర్ అండ్ బి పరిధి లోనికి రావా...?

పరిధి దాటి చొచ్చుకువస్తున్న ఆక్రమణదారులు

కానరాని కల్వర్టులు అసంపూర్తి డ్రైనేజీలు

పత్తాకైనా పర్యవేక్షించని అధికారులు

2లో



అశ్వాపురం, ప్రభాతవార్త, అశ్వాపురం మండలంలో రోడ్డు మరియు భవనముల శాఖ నిర్లక్ష్యం మాటున నీలి నీడలెన్నో దాగివున్నాయి. విచ్చలవిడిగా పరిధి దాటి చొచ్చుకువస్తున్న ఆక్రమణ దారుల తీరు తో, రహదారి వ్యవస్థ సరిగా లేకపోవడంతో పయనించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురై అసువులు బాస్తున్నారు. కొత్తగూడెం నుండి ఏటూరు నాగారం వెళ్లే ప్రధాన రహదారి సుమారు 20 కిలోమీటర్లకు పైగా ఈ మండల పరిధిలో ఉంటుంది. ప్రధాన రహదారికి ఇరు ప్రక్కల ఆక్రమణల జోరు కొనసాగుతుంది.






### అన్నదాతల రెక్కల కష్టాన్ని..

# అక్రమంగా దోచేశారు...?

**ధాన్యం,కొనుగోళ్లలో మిల్లర్ల అడ్డగోలు దోపిడీ...?**

**మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారుల అక్రమాలరాజ్యం..?**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..?**

**మార్క్ఫెడ్ నిబంధనలకు పాతర..?**

**కొణిజర్ల మండలంలో తరుగు పేరుతో యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్ల దౌర్భాగ్యం ..?**

అన్నదాత రెక్కల కష్టంతో పండించిన పంటను కొందరు మిల్లర్లు అక్రమంగా దోచేశారని,బండెడు చాకిరి,అవస్థలకోర్చి పంటలు పండించినా అప్పులు మిగిలి, బతుకు భారమై దగా పడ్డ దుస్థితి నేడు రైతన్నలకు దాపరించింది.. కాగా అటు ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని హామీ ఇచ్చినా.. ఆ మేరకు రైతులు తమ పంటను మార్క్ఫెడ్,సివిల్ సప్లై ఆధ్వర్యంలో ఐకేపీ,వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన పంటను మిల్లులకు తోలుదామంటే అక్కడకూడా ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి కొందరు మిల్లర్లు, అధికారులు, అక్రమాలకు పాల్పడుతూ దోచేస్తున్నవైనం.. ఇట్టి దోపిడీ మొక్కజొన్నకి ఒక్కో బస్తాకి లారీ కిరాయి,వెయిటింగ్ చార్జీల పేరుతో 50రూపాయలు చొప్పున అడ్డంగా దోచుకోగా,దాన్యాని కైతే తరుగు పేరుతో ఒక్కో క్వింటాకి 10నుండి 18 కేజీల వరకు కటింగ్ పేరుతో మిల్లర్లు యదేచ్ఛగా దోపిడీ చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ..రైతన్న రెక్కల కష్టాన్ని నిలువు దోపిడీ చేస్తున్నా రైతులు ఆవేదన చెందుతున్నా..సంబంధిత వ్యవసాయ,మార్క్ ఫెడ్ అధికారులు, చోద్యం చూస్తున్నారే కానీ చెర్యలు తీసుకున్న పాపాన పోలేదని, ప్రజా ప్రభుత్వంలోనూ అన్నదాతలను నిలువునా దోచుకోవడమేనా అంటూ కొణిజర్ల మండల రైతులు గగ్గోలు పెడుతున్నదుస్థితి..ఇట్టి వ్యవహారంపై జిల్లా కలెక్టర్,రాష్ట్ర వ్యవసాయ మంత్రి దృష్టి సారించి తక్షణమే రైతులు పండించిన పంటల కొనుగోళ్ల వ్యవహారంలో అడ్డగోలుగా కొందరు అధికారులు, మిల్లర్లు జరిపిన అక్రమాలపై విచారణ జరిపి బాద్యులపై చెర్యలు తీసుకొవాలని అన్నదాతలు ఆర్థిస్తున్నారు.

**కొణిజర్ల మే 17ప్రభాత వార్త :**

ప్రభుత్వం రైతుని రాజుని చేయాలనే సంకల్పంతో అన్నదాత పండించిన ప్రతిగింజ"ను కొని అండగా నిలబడతామని రాష్ట్ర మంత్రులు,అధికారులు ముక్తకంఠంతో హామీలిచ్చి, పంటల కొనుగోళ్లలో మార్క్ ఫెడ్ నిబంధనలను పాటించాలని ఆదేశాలిచ్చి, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులైన మిల్లర్ల లైసెన్స్ రద్దు చేస్తామని ఆదేశాలిచ్చినా కూడా... కొందరు అధికారుల అండదండలతో మిల్లర్లు, దళారీలు కుమ్మక్కై అన్నదాతల కష్టాన్ని యమ దర్జాగా దోచేసుకుంటున్న దుస్థితి కొనిజర్ల మండలంలో దాపరించింది. పొట్టకూటి కోసం రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటలలు మొక్కజొన్న,ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకున్నా.. అక్కడకూడా అధికారుల అండదండలకు తోడు,పర్యవేక్షణ లోపాన్ని ఆసరా చేసుకుని కొందరు మిల్లర్లు, అధికారులు అడుగడుగునా



అక్రమాలకు పాల్పడుతూ నిలువున దోచుకుంటున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకెళ్తే కొణిజర్ల మండలంలో గత రబీ సీజన్లో రైతులు మొక్కజొన్న 22000వేల ఎకరాల్లో,వరి పంట 6550 ఎకరాల్లో సాగు చేయగా, వర్షాలు,విపత్తులను అధిగమించి రైతుకు ఆశాజనకంగా పంట దిగుబడి వచ్చింది. కాగా ఇట్టి పంటలను ప్రభుత్వ నిబంధనలు మేర..మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ద్వారా, పంట కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. ఇట్టి కొనుగోలు కేంద్రాల్లో రైతుల తమ పంటలను అమ్ముకోవడానికి, ఆదిలోనే గన్నీ సంచులు , ఆన్లైన్ కోసం సొసైటీల దగ్గర అర్థరాత్రులు దాకా పడిగాపులు కాయాల్సిన గతి పట్టింది. ఐనకానీ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన మొక్కజొన్నను కాటాలు వేసి లారీల ద్వారా మిల్లర్లకు తరలించడానికి లారీల కొరతతో పదేశి రోజులు తరబడి కల్లాల్లోనే ఉంచాల్సిన దుస్థితి నెలకొన్నది.. తీరా లారీలు దొరికినా , వెయిటింగ్ చార్జీల పేరుతో ఒక్కో మొక్కజొన్న బస్తా కి 10నుండి 50 రూపాయల వరకు రైతుల నుండి వసూలు చేసి అడ్డంగా దోచుకోగా.. ఇక ధాన్యాని కైతే మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల దగ్గర ఒక్కో కింటాకు తరుగు పేరుతో 10 నుండి 18 కేజీల వరకు కటింగ్ తీసివేసి బహిరంగ అక్రమ దోపిడీ చేస్తున్నారనే వాస్తవాన్ని రైతులు బహిరంగానే చెప్పడమే కాక, రైతులు, పలు పార్టీల నాయకులు రోడ్డెక్కి నిరసన చెపట్టినారు.. ఈ వ్యవహారమంతా సంబంధిత మార్క్ఫెడ్,వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులకు తెలిసినా..?మండలంలో ఒక్క అధికారి,సదరు మిల్లర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతూ ఎండనక,వాననక,అప్పులు, కొప్పులు చేసి,పెట్టుబడిపెట్టి శ్రమకోర్చి మరీ పంటలు పండిస్తే.. అమ్మే కాడికి వచ్చేసరికి, మొండి చేయి చూపించి.. అధికారులు అండదండలతో మిల్లర్లు అక్రమంగా దోచుకుంటూ.. రెక్కల కష్టాన్ని నిబంధనల పేరుతో ఖూనీ చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన చెందుతూ.. ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి విచారన పట్టాల్సిన ప్రభుత్వ పెద్దలు,అధికారులు.. మోనం వహిస్తూ ప్రకటనలు చేస్తున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదని, పెట్టిన పెట్టుబడి డబ్బులు తిరిగొచ్చే గత్యంతరం లేక, అప్పుల ఊపులో చిక్కుకోవాల్సి రావడంతో ఇల్లు గడిచే దిక్కే కరువై బతుకు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు తమ ఆవేదనను వెళ్ళబుచ్చుతూ.. ఇట్టి అక్రమాల వ్యవహారంపై తక్షణమే సంబందిత వ్యవసాయ మంత్రివర్యులు,జిల్లా కలెక్టర్ స్పందించి.. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో కొందరు అధికారులు, మిల్లర్ల ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్లక్ష్యం మాటున నీలి నీడలెన్నో...!

**అసువులు బాసిన జనులెందరు...?**

**విగ్రహాలు మాత్రమే ఆర్ అండ్ బి పరిధా....!**

**ఆక్రమణలు ఆర్ అండ్ బి పరిధి లోనికి రావా...?**

**పరిధి దాటి చొచ్చుకువస్తున్న ఆక్రమణదారులు**

**కానరాని కల్వర్టులు అసంపూర్తి డ్రైనేజీలు.**

**పత్తాకైనా పర్యవేక్షించని అధికారులు.**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 17:** అశ్వాపురం మండలంలో రోడ్డు మరియు భవనముల శాఖ నిర్లక్ష్యం మాటున నీలి నీడలెన్నో దాగివున్నాయి. విచ్చలవిడిగా పరిధి దాటి చొచ్చుకువస్తున్న ఆక్రమణ దారుల తీరు తో, రహదారి వ్యవస్థ సరిగా లేకపోవడంతో పయనించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురై అసువులు బాస్తున్నారు.కొత్తగూడెం నుండి ఏటూరునాగారం వెళ్లే ప్రధాన రహదారి సుమారు 20 కిలోమీటర్లకు పైగా ఈ మండల పరిధిలో ఉంటుంది. ప్రధాన రహదారికి ఇరు ప్రక్కల ఆక్రమణల జోరు కొనసాగుతుంది. ఆర్ అండ్ బి పరిధి దాటి ఖాళీ ప్రదేశాలను పూడ్చివేసి పలు వ్యాపారములు బెల్టు షాపులు నిర్వహిస్తున్న దాఖలాలు ఉన్నాయి. కనుచూపుమేరలోనే అంతా నడుస్తున్న కార్యనిర్వహణ అధికారులు మాత్రం పత్తా కైనా పర్యవేక్షించకుండా కార్యాలయానికి మాత్రమే పరిమితమయ్యారు. అధికారుల మోనంతో ఆక్రమణల జోరు రెట్టింపు అయింది.విగ్రహాల పై ఉన్న శ్రద్ధ ఆక్రమణలపై లేదా..!ఇటీవల అశ్వాపురం మండల కేంద్రంలోని సెంటర్ డివైడర్లపై ఏర్పాటు చేసిన విగ్రహాలను అనుమతి లేకుండా ఏర్పాటు చేయటం చట్ట విరుద్ధమని, ఏడు రోజులలోగా విగ్రహాలను ఏర్పాటు చేసిన కమిటీలు స్వయంగా వాటిని తొలగించాలని, ఈ విగ్రహాల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రోడ్లు భవనాల శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. అదే క్రమంలో ఈ విగ్రహాలపై ఉన్న శ్రద్ధ ఆక్రమణలపై లేదా అని పలువురు అధికారులను ప్రశ్నిస్తున్నారు. విచ్చలవిడిగా ఆక్రమణలు జరుపుతూ ఆర్ అండ్ బి శాఖ పరిధిలో ఉన్న స్థలాల్లో ప్రవేశిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తూ బెల్ట్ షాపుల దందా చేస్తూ అర్ధరాత్రి దాకా వ్యాపారం చేస్తూ ప్రజలను ప్రమాదాలకు గురి చేసే ఈ తతంగం అధికారులకు దాకా చేరలేదా,లేదా తమ దృష్టికి వచ్చిన వాటికి మాత్రమే మేము బాధ్యులమంటున్నారా,డాక్టర్ బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించబడతాయి. మరి మాకు లేని హక్కులు వారికి ఎందుకు, షరతులు మాకు మాత్రమే ఎందుకు వర్తిస్తాయి అని విగ్రహాల ప్రతిష్టాపన నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు.అధ్వానమైన రహదారి,నిత్యం ప్రమాదాలకు నిలయంగొల్లగూడెం గ్రామం దగ్గరనుండి మొండికుంట గ్రామ పరిధి వరకు మెయిన్ రోడ్డు అస్తవ్యస్తంగా అధ్వానంగా తయారై నిత్యం ప్రమాదాలకు నిలయమవుతుంది.మరీ ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధిక లోడ్లతో ప్రయాణిస్తున్న వాహనాల తాకిడికి రహదారి ఉపరితలం కుంగిపోయి,ఒక ప్రక్కకు ఎత్తుగా జరిగి,బీటలుగా మారి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి.నిత్యం ఏదో ఒక ప్రమాదం సంభవిస్తున్నా, పట్టించుకునే వారు కరువయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు.కానరాని కల్వర్టులు, అసంపూర్తిగా డ్రైనేజీలు.ప్రధాన రహదారి వెంబడి ఉండే కల్వర్టులు కూలిపోయినాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. రాత్రిపూట ప్రయాణించే వాహనదారులు కల్వర్టులు కనిపించక చెత్తాచెదారంతో నిండిపోయి ఉండేసరికి ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు దగ్గరకు వచ్చిందాకా కనిపించకపోవడంతో కొంతమంది ద్విచక్ర వాహనదారులు కాలువలలో పడి పోయి గాయాల పాలవుతున్నారు.తీరు మారుతుందా... తిప్పలు తప్పుతుందా..ఆర్ అండ్ బి రహదారి ఆక్రమణలపై, ధ్వంసమైన ప్రధాన రహదారిపై, డ్రైనేజీ వ్యవస్థపై, కల్వర్ట ఏర్పాట్లపై పలుమార్లు ప్రజలు పత్రికా ముఖమైన ప్రకటనలు ఇచ్చినా, అధికారులకు విన్నవించుకున్నా వారి తీరు మారట్లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి, పరిశీలించి ప్రయాణికులకు వాహనదారులకు, సరైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, నిబంధనల ప్రకారం ఆక్రమణలు తొలగించాలని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు, నూతన కల్వర్టులు నిర్మించాలని, అధికారులు తీరు మార్చుకొని తమ తిప్పలు తప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వంపై యుద్ధానికి

# సిద్ధమైన వివోఏలు ....

**జిల్లాలో 18 వేల మంది సమ్మె కు వెళ్లనున్న వైనం ...**

**చాలీచాలని జీతాలతో జీవితాలు అడుగంటి పోయాయని ఆవేదన**

**అర్హులైన వివో ఏ లకు సీసీలుగా పదోన్నత కల్పించాలి...**

**వెట్టి చాకిరి చేసి రోగాలు పాలవుతున్నామని ఆందోళన**

**వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ డిమాండ్**

**నేటి నుంచి జిల్లాలో సమ్మెబాట ...**

**చింతకాని ప్రభాతవార్త** మహిళలని కోటీశ్వరులు గా చేయాలనే ప్రభుత్వ లక్ష్యం దేవుడేరుగు కానీ కనీసం వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేపించుకుంటూ నానా అవస్థలు పేడుతున్నరని కనీసం పట్టించుకునే నాథుడు లేడని ప్రభుత్వంపై యుద్ధానికి వివోఏలు సిద్ధమయ్యారు రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ సేర్ఫ్ లో పనిచేస్తున్న వివోఏలు తమ హక్కుల సాధనకై నేటి నుండి సమ్మెబాట పట్టానున్నారు జిల్లాలో ఐకేపి డిఆర్డిఏ సేర్ఫ్ ద్వారా గ్రామ సమాక్యలో గ్రామదీపిక లుగా 18 వేలమంది పనిచేస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ దీపికలుగా గ్రామ సమైక్యల ద్వారా మహిళలకు సేవలు అందిస్తూ మహిళా సాధికారతలో వారంతు కృషి చేస్తున్నారు కానీ వారికి చాలీచాలని జీతంతో కుటుంబాలు గడవక రోడ్డున పడిన పరిస్థితి కోకొల్లలుగా ఉన్నాయి వివో ఎలా జీవిత ప్రయాణంలో అనేక దౌర్భాగ్య పరిస్థితులు ఘటనలు ఎదురైన సందర్భాలు లేకపోలేదు అనేక సంవత్సరాల నుంచి గ్రామంలో చిన్న సంఘాల గ్రూపులన్నిటిని బలోపేతం చేస్తూ మహిళలందరూ అభివృద్ధి చెందే విధంగా వీరి కృషి వర్ణించలేని చెప్పవచ్చు జీతాలు లేక కుటుంబాన్ని పోషించుకోలేక నానాఅవస్థలు పడుతున్నామని వాళ్ళు బహిరంగంగానే మొరపెట్టుకుంటున్నారు మహిళలందరినీ మహారాణులుగా చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం అందులో పనిచేస్తున్న వివోఏలకు వేతనం ఇవ్వకుండా ఉంటుందని ఐకెపి వివో ఎ జేఏసీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివో ఎ కుఉద్యోగ భద్రత కల్పించకుండా ..చనిపోతే కనీసం కుటుంబానికి ఆసరాగా ఉండే ఇన్సూరెన్స్ కూడా కల్పించటము లేదని పని భారం తగ్గించడం లేదని పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి సమస్యలపై తక్షణమే ప్రభుత్వం స్పందించి 20 వేల రూపాయల జీతం ప్రకటించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ అవకాశం కల్పించి , అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని ట్యాబ్ సౌకర్యం కల్పించి 58 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు

# మృత్యువుతో పోరాడి ఓడిన తల్లీకూతురు...

**ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన...**

**బాబుక్యాంప్ లో తీవ్ర విషాదం...**

**కొత్తగూడెం క్రైమ్, మే 17 ప్రభాతవార్త:** కలకాలం తోడుగా ఉంటాను... కష్టసుఖాల్లో నిన్ను విడువను ఎడబాయను అని పెళ్లినాడు చేసుకున్న ప్రమాణాలకు కట్టుబడి ఉండడమే మన వివాహ బాంధవ్యం. అయితే తన భర్తతో విడాకులు తీసుకొని వేరుగా ఉంటున్న కానీ మూడు నెలల క్రితం తన భర్త చనిపోవడంతో... అదే విషయాన్ని గుర్తు చేసుకుంటూ మనోవేదనకు గురవుతూ ఇక తనకంటూ ఎవరూ లేరు... అనే భావనతో ఆత్మహత్య చేసుకోవాలని ఆ తల్లి నిర్ణయించుకుంది. తన తదనంతరం తన కుమార్తె అనాధ కాకూడదని ఆలోచించిందో ఏమో తెలియదు గానీ తన కూతురికి విషమిచ్చి ఆ తల్లి కూడా సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత 20 రోజులుగా మృతితో పోరాడుతున్న ఆ తల్లి కూతురు ఓడిపోయారు ఆదివారం మృతి చెందడంతో బాబు క్యాంపులో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. కొత్తగూడెం లోని చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ గ్రామ పంచాయతీ లో గంపా రమ్య(35) ఆమె కూతురు ఆద్య(9) నివసిస్తున్నారు. రమ్య భర్త తో విడాకులు కావడంతో కొంతకాలంగా తల్లి కూతుర్లు ఇద్దరే నివసిస్తున్నారు. విడాకులు తీసుకున్న రమ్య భర్త గత మూడు నెలల క్రితం చనిపోవడంతో రమ్య మానసికంగా, ఆర్థికంగా వత్తిడికి గురై ఎవ్వరికీ చెప్పుకోలేనంత బాధతో ఉంది. కొత్తగూడెంలో గత నెల ఏప్రిల్ 28 వ తారీకు(20 రోజుల క్రితం) బాబు క్యాంప్ కాలనీలో తన ఇంట్లో 9 ఏళ్ల పాప ఆద్య కు గడ్డి మందు ( విషం) తాగించి తల్లి రమ్య కూడా గడ్డి మందు తాగడంతో ఇద్దరు అపస్మారక స్థితికి చేరడంతో వారిని గమనించిన స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మెరుగైన చికిత్స కోరకు ఖమ్మం కు తరలించడం జరిగింది. రమ్య ఆమె కూతురు ఆద్య 20 రోజులు మృత్యువు తో పోరాడి చికిత్స పొందుతూ ఈ రోజు తల్లి, కూతురు మృతి చెందారు. తల్లి కూతుర్లు మృతి చెందడంతో బాబు క్యాంపు కాలనీలో విషాదఛాయలు అలుము కున్నాయి. తల్లి కూతుళ్ళను గుట్టు చప్పుడు కాకుండా అత్యక్రియలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయగా, పోలీసులకు సమాచారం అందడంతో ఇద్దరి మృతదేహాలను కొత్తగూడెం సర్వజనా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. కొత్తగూడెంలో ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని సీఐ కరుణాకర్ దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదాతల రెక్కల కష్టాన్ని.. అక్రమంగా దోచేశారు...?

### .ధాన్యం,కొనుగోళ్లలో మిల్లర్ల అడ్డగోలు దోపిడీ...?

### మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారుల అక్రమాలరాజ్యం..?

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..?

### మార్క్ఫెడ్ నిబంధనలకు పాతర..?

### కొణిజర్ల మండలంలో తరుగు పేరుతో యదేచ్ఛగా

### అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్ల దౌర్భాగ్యం ..?

*కొణిజర్ల మే 17ప్రభాత వార్త :*

అన్నదాత రెక్కల కష్టంతో పండించిన పంటను కొందరు మిల్లర్లు అక్రమంగా దోచేశారని,బండెడు చాకిరి,అవస్థలకోర్చి పంటలు పండించినా అప్పులు మిగిలి, బతుకు భారమై దగా పడ్డ దుస్థితి నేడు రైతన్నలకు దాపరించింది ..కాగా అటు ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని హామీ ఇచ్చినా.. ఆ మేరకు రైతులు తమ పంటను మార్క్ఫెడ్,సివిల్ సప్లై ఆధ్వర్యంలో ఐకేపీ,వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన పంటను మిల్లులకు తోలుదామంటే అక్కడకూడా ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి కొందరు మిల్లర్లు, అధికారులు, అక్రమాలకు పాల్పడుతూ దోచేస్తున్నవైనం..ఇట్టి దోపిడీ మొక్కజొన్నకి ఒక్కో బస్తాకి లారీ కిరాయి,వెయిటింగ్ చార్జీల పేరుతో 50రూపాయలు చొప్పున అడ్డంగా దోచుకోగా,దాన్యాని కైతే తరుగు పేరుతో ఒక్కో క్వింటాకి 10నుండి 18 కేజీల వరకు కటింగ్ పేరుతో మిల్లర్లు యదేచ్ఛగా దోపిడీ చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ..రైతన్న రెక్కల కష్టాన్ని నిలువు దోపిడీ చేస్తున్నా రైతులు ఆవేదన చెందుతున్నా..సంబంధిత వ్యవసాయ,మార్క్ ఫెడ్ అధికారులు, చోద్యం చూస్తున్నారే కానీ చెర్యలు తీసుకున్న పాపాన పోలేదని, ప్రజా ప్రభుత్వంలోనూ అన్నదాతలను నిలువునా దోచుకోవడమేనా అంటూ కొణిజర్ల మండల రైతులు గగ్గోలు పెడుతున్నదుస్థితి..ఇట్టి వ్యవహారంపై జిల్లా కలెక్టర్,రాష్ట్ర వ్యవసాయ మంత్రి దృష్టి సారించి తక్షణమే రైతులు పండించిన పంటల కొనుగోళ్ల వ్యవహారంలో అడ్డగోలుగా కొందరు అధికారులు, మిల్లర్లు జరిపిన అక్రమాలపై విచారణ జరిపి బాద్యులపై చెర్యలు తీసుకోవాలని అన్నదాతలు ఆర్థిస్తున్నారు.

ప్రభుత్వం రైతుని రాజుని చేయాలనే సంకల్పంతో వ్యవసాయ పంటలకు మద్దతు ధర ప్రకటించి..అన్నదాత పండించిన ప్రతిగింజ"ను కొని అండగా నిలబడతామని రాష్ట్ర మంత్రులు,అధికారులు ముక్తకంఠంతో హామీలిచ్చి, పంటల కొనుగోళ్లలో మార్క్ ఫెడ్ నిబంధనలను పాటించాలని ఆదేశాలిచ్చి, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని, బాధ్యులైన మిల్లర్ల లైసెన్స్ రద్దు చేస్తామని ఆదేశాలిచ్చినా కూడా... కొందరు అధికారుల అండదండలతో మిల్లర్లు, దళారీలు కుమ్మక్కై అన్నదాతల కష్టాన్ని యమ దర్జాగా దోచేసుకుంటున్న దుస్థితి కొనిజర్ల మండలంలో దాపరించింది. పొట్టకూటి కోసం రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటలలు మొక్కజొన్న,ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకున్నా.. అక్కడకూడా అధికారుల అండదండలకు తోడు,పర్యవేక్షణ లోపాన్ని ఆసరా చేసుకుని కొందరు మిల్లర్లు, అధికారులు అడుగడుగునా అక్రమాలకు పాల్పడుతూ నిలువున దోచుకుంటున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వివరాల్లోకెళ్తే కొణిజర్ల మండలంలో గత రబీ సీజన్లో రైతులు మొక్కజొన్న 22000వేల ఎకరాల్లో,వరి పంట 6550 ఎకరాల్లో సాగు చేయగా, వర్షాలు,విపత్తులను అధిగమించి రైతుకు ఆశాజనకంగా పంట దిగుబడి వచ్చింది. కాగా ఇట్టి పంటలను ప్రభుత్వ నిబంధనలు మేర..మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ద్వారా, పంట కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. ఇట్టి కొనుగోలు కేంద్రాల్లో రైతుల తమ పంటలను అమ్ముకోవడానికి, ఆదిలోనే గన్నీ సంచులు , ఆన్లైన్ కోసం సొసైటీల దగ్గర అర్ధరాత్రులు దాకా పడిగాపులు కాయాల్సిన గతి పట్టింది. ఐనకానీ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన మొక్కజొన్నను కాటాలు వేసి లారీల ద్వారా మిల్లర్లకు తరలించడానికి లారీల కొరతతో పదేశి రోజులు తరబడి కల్లాల్లోనే ఉంచాల్సిన దుస్థితి నెలకొన్నది.. తీరా లారీలు దొరికినా , వెయిటింగ్ చార్జీల పేరుతో ఒక్కో మొక్కజొన్న బస్తా కి 10నుండి 50 రూపాయల వరకు రైతుల నుండి వసూలు చేసి అడ్డంగా దోచుకోగా.. ఇక ధాన్యానికైతే మిల్లర్లు ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల దగ్గర ఒక్కో కింటాకు తరుగు పేరుతో 10 నుండి 18 కేజీల వరకు కటింగ్ తీసివేసి బహిరంగ అక్రమ దోపిడీ చేస్తున్నారనే వాస్తవాన్ని రైతులు బహిరంగానే చెప్పడమే కాక, రైతులు, పలు పార్టీల నాయకులు రోడ్డెక్కి నిరసన చెపట్టినారు .. ఈ వ్యవహారమంతా సంబంధిత మార్క్ఫెడ్,వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై అధికారులకు తెలిసినా..?మండలంలో ఒక్క అధికారి,సదరు మిల్లర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతూ ఎండనక,వాననక,అప్పులు, కొప్పులు చేసి,పెట్టుబడిపెట్టి శ్రమకోర్చి మరీ పంటలు పండిస్తే.. అమ్మే కాడికి వచ్చేసరికి, మొండి చేయి చూపించి..అధికారులు అండదండలతో మిల్లర్లు అక్రమంగా దోచుకుంటూ.. రెక్కల కష్టాన్ని అడ్డగోలు నిబంధనల పేరుతో ఖూనీ చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన చెందుతూ.. ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి విచారన పట్టాల్సిన ప్రభుత్వ పెద్దలు,అధికారులు.. మోనం వహిస్తూ ప్రకటనలు చేస్తున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదని, పెట్టిన పెట్టుబడి డబ్బులు తిరిగొచ్చే గత్యంతరం లేక, అప్పుల ఊబిలో చిక్కుకోవాల్సి రావడంతో ఇల్లు గడిచే దిక్కే కరువై బతుకు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు తమ ఆవేదనను వెళ్ళబుచ్చుతూ.. ఇట్టి అక్రమాల వ్యవహారంపై తక్షణమే సంబందిత వ్యవసాయ మంత్రివర్యులు,జిల్లా కలెక్టర్ స్పందించి.. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆధ్వర్యంలో కొందరు అధికారులు, మిల్లర్ల ఆధ్వర్యంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

### 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

*కారేపల్లి మే 17 ప్రభాతవార్త*

గతంలో తమతో చదువుకున్న విద్యార్థిని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి విద్యార్థులు ఐక్యతతో బాధిత కుటుంబానికి 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్న వైనమిది. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన బత్తుల భాగ్యలక్షి ్మ ఇటీవల లింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఆమె మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భాగ్యలక్షి ్మకి వరుణ్, కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈ నేపథ్యంలో మానవత్వాన్ని చాటుతూ 2002 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి భాగ్యలక్షి ్మ కుటుంబానికి తమవంతు సహాయంగా రూ.16,000 ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా పిల్లలు పదో తరగతి పూర్తి చేసే వరకు వారికి అవసరమైన పుస్తకాల ఖర్చులను తామే భరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సహాయం పట్ల గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు 2002 బ్యాచ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన వారి సేవాభావాన్ని పలువురు అభినందించారు.






## రోడ్డు ప్రమాదంలో క్రేన్ డ్రైవర్ మృతి

*కారేపల్లి మే 17 ప్రభాతవార్త*

ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గంలో గాంధీనగర్ గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద భారీ క్రేన్ అదుపుతప్పి పడిపోయిన



ఘటనలో క్రేన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి మండలం తడికలపూడి నుండి ఖమ్మం కు క్రేన్ బయలుదేరిన భారీ క్రేన్ ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మార్గంలో గాంధీనగర్ పెట్రోల్ బంకు సమీపాన టైర్ పేలిపోవడంతో జరిగిన ప్రమాదంలో కొత్తగూడెం కు చెందిన రాజేష్ (40) అక్కడికక్కడే చనిపోయాడు. ఖమ్మం కు చెందిన క్రేన్ యజమాని చింతా రామకృష్ణ దగ్గర ఒక నెల రోజుల నుండి డ్రైవర్ గా పని చేస్తున్నట్టు తెలిసింది. సమాచారం తెలుసుకున్న కారేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

## గుండెపోటుతో యువరైతు మృతి..

### కుటుంబానికి జేవీడి అధినేత ఆర్థిక సాయం

*కొణిజర్ల మే 17ప్రభాత వార్త :*

మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన యువ రైతు పొన్నెబోయిన శ్రీను (42) ఆదివారం గుండెపోటుతో అకాల మరణం సంభవించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దంతాల ప్రశాంతి,ప్రముఖ వ్యాపార వేత్త జేవీడి అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు,కొణిజర్ల మాజీ సర్పంచ్



సూరంపల్లి రామారావు మృతదేహన్ని సందర్శించి నివాళ్ళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుబూతిని తెలిపి,కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. అందరితో కలివిడిగా ఉండే శ్రీను అనుకోని విధంగా మృతి చెందటంతో, కుటుంబ సభ్యులకు కన్నీరు, మున్నీరుగా విలపించడంతో..గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీటీసీ మీటు దంతాల నరసింహారావు దాదాసాహెబ్ తదితరులున్నారు.

## ఐదుగురు వ్యక్తుల పై బైండోవర్ కేసులు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

పశువుల అక్రమ రవాణా విషయంలో ఐదుగురు వ్యక్తులపై ఆదివారం బైండోవర్ కేసులు నమోదు చేసి తహసిల్దార్ వద్ద హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం సిఐ టి వెంకటప్పయ్య తెలిపారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు

## కుర్నవల్లిలో 150 గ్రాముల బంగారం చోరీ..?

*తల్లాడ, మే 17, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో దొంగలు 150 గ్రాముల బంగారాన్ని చోరీకి పాల్పడ్డారు. కుర్నవల్లికి చెందిన ఐలూరి నారాయణరెడ్డి ఇంట్లో 150 గ్రాముల బంగారం చెక్క బల్లాలో ఫర్స్ లో పెట్టి తాళం వేసి ఉంది. ఆదివారం బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్ళేందుకు వెళ్ళేందుకు బల్లలో ఉన్న బంగారు ఆభరణాల కోసం తాళం తీయగా ఫర్స్ మాత్రమే ఉంది తప్ప బంగారం కనబడలేదు. దీంతో బాధితులు లబోదిబోమంటూ ఏడుస్తుండగా చుట్టు పక్కల వారు వచ్చి చూడగా తాళానికి గాని, బల్లకు గాని ఏ మాత్రం డ్యామేజి లేకుండా దొంగలు బంగారం చోరికి పాల్పడటంతో పక్కాగా తెలిసిన వారే దొంగతనానికి పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేస్తుండగా పోలీస్‌లు సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు సేకరించారు. ఇటీవల తల్లాడ మండలంలో వరుస దొంగతనాలకు అడ్డాగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. తల్లాడ పట్టణంలో ఐదు తులాలకు పైగా బంగారం, నగదుకు చోరీకి పాల్పడ్డ పట్టించుకోని పోలీస్‌లు కొత్త వెంకటగిరిలో ఓ దేవాలయం హుండీలో రూ. 2 వేల నగదు చోరీకి పాల్పడితే హైద్రాబాద్ స్థాయి అధికారి స్థానిక పోలీస్‌లపై ఒత్తిడి తీసుకువస్తే దానిపై ప్రత్యేక దృష్టి సారించారనే విమర్శలున్న నేపథ్యంలో పోలీస్‌లు ఈ చోరికి కేసును ఏ విధంగా చేధిస్తారో వేచి చూడాల్సి ఉంది.





# ఘనంగా గోదావరి నదిహారతి

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:





అధిక జేష్ఠ మాసం శుక్లపక్షం పాడ్యమిని పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రామవజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో అధిక జేష్ఠ మాసం ఆదివారంతో ప్రారంభమైనందున లోకకళ్యాణ అర్థం అధిక మాసంలో చేసే సత్కార్యాల వల్ల గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి జరుగుతుందని, ఈ అధిక మాసంలో చేస్తున్న గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. నంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రవికుమార్ శర్మ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, కృష్ణమాచార్య, కదంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, కంజర్ల సుబ్రహ్మణ్యం, తేజ శర్మ, వీరభద్ర శర్మ, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గుర్తుతెలియని వృద్ధుడి మృతి



**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా సంచరిస్తున్న ఒక గుర్తుతెలియని వృద్ధుడు (సుమారు 80 సంవత్సరాలు) అనారోగ్యంతో మృతి చెందినట్లు భద్రాచలం టౌన్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతి చెందిన వ్యక్తి గత ఏడాది కాలంగా రెవెన్యూ కాలనీలో సంచార జీవితం గడుపుతూ, భిక్షాటన చేయడం మరియు రోడ్డు పక్కన ప్లాస్టిక్ బాటిళ్లను ఏరుకుని జీవనం సాగించేవాడు. అలా వచ్చిన డబ్బుతో మద్యానికి బానిసైన సదరు వృద్ధుడు, గత 15 రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఆహారం తీసుకోలేదు. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం 7:00 గంటల ప్రాంతంలో అతను మరణించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వయస్సు: సుమారు 80 సంవత్సరాలు, ఎత్తు: 6 అడుగులు, శరీర రంగు: నలుపు, నెలవు: గడ్డంతో ఉన్నాడు, ప్రస్తుతం మృతదేహాన్ని గుర్తింపు కోసం భద్రాచలం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మార్చురీ నందు భద్రపరిచారు. పైన పేర్కొన్న ఆనవాళ్లు కలిగిన ఈ వృద్ధుడిని గుర్తించిన వారు గానీ, లేదా అతని బంధుత్వాల గురించి సమాచారం తెలిసిన వారు గానీ వెంటనే భద్రాచలం టౌన్ పోలీసులను సంప్రదించాల్సిందిగా పట్టణ ఎస్సై రామకృష్ణ తెలిపారు. వివరాలకు 8712682105, 8712682160 ఫోన్ నంబర్లను సంప్రదించాలను కోరారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో

## సమస్యకు పరిష్కారం: సర్పంచ్ తాటి వాణి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు ప్రారంభించడం ఆనందంగా ఉందని కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో ఆదివారం నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ఉప సర్పంచ్ బి. మోహన్ రావు తో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఎస్సీ కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురదమయమై రాకపోకలకు నానా అవస్థలు పడేవారు. వారి కష్టాలను చూసి చలించిపోయి, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లాను. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ సీసీ రోడ్డును మంజూరు చేయించారు" అని తెలిపారు. రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ఈ సందర్భంగా కాలనీవాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అంతోటి కృష్ణ లీల, ఉసిల్ల రాజేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉండేటి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కార్యదర్శి బోడ దివ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. నాగిరెడ్డి, గ్రామ పెద్దలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన రోడ్డు రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



నడికుడి గ్రామంలో నడికుడి గ్రామపంచాయతీ సర్పంచ్ జగిడి పోలమ్మ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో 2026 మార్చి లో నిర్వహించిన 10వ తరగతి ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన ఆ గ్రామానికి చెందిన అపక సాయి తేజ ను నడికుడి ఉద్యోగస్తులు మరియు గ్రామస్తుల సమక్షంలో సన్మానించారు పదవ తరగతి పరీక్షల్లో 504 మార్కులు సాధించిన ఆ విద్యార్థి ప్రతిభను అభినందించారు ఈ సందర్భంగా పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో మంచి విలువలతో ఉంటూ తల్లిదండ్రులను పెద్దవారిని గౌరవిస్తూ ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రమశిక్షణతో చదివి సమాజంలో ఉన్నతంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు అప్క శంకర్ కొమరం లక్ష్మయ్య జగడి వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు కాకా వెంకటేశ్వర్లు కొమరం భద్రయ్య అప్క లక్ష్మయ్య అప్క రాముడు మర్మం భద్రయ్య అప్క రత్తమయ్య అపకవిజయలక్ష్మి ్మ సున్నం శారద ఉబ్బ చిలకమ్మ గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు




# గిరిజన దర్బార్‌కి అధికారులు సకాలంలో హాజరుకావాలి

## - ఐటీడీఏ పీఓ బి.రాహులు

భద్రాచలం ప్రభాతవార్త:



సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ముగిసిన విద్యా వారోత్సవాలు

## - చివరి రోజు సీఎస్ఆర్ డోనర్స్, ఇతర దాతల

## సన్మాన కార్యక్రమం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:




ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం అటానమస్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 11 నుంచి 17 వరకు జరిగిన విద్యా వారోత్సవాలలో భాగంగా చివరి రోజు సీఎస్ఆర్ డోనర్స్, ఇతర దాతల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. ఆదివారం నాడు కళాశాలలో చివరి రోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెంగల్ రావు డీజీఎం ఐటీసీ, పాల్గొని కళాశాల అభివృద్ధి, వసతులు కల్పనలో ఐటిసి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ కూలర్లు అందించిన రోటరీ క్లబ్ తరఫున డీవీకే నాయుడు, కంప్యూటర్ ప్రింటర్ ను అందించిన సిపిడిసి మెంబర్ జీ. శంకర్రావు, కళాశాలలో పూల కుండీలు, మొక్కలు అందించిన మాగంటి వెంకటేశ్వరరావు, బీ. విశ్వనాథ్ అసిస్టెంట్ హెచ్ ఆర్ మేనేజర్ ఐటీసీ పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధికి, సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని తెలియజేశారు. కళాశాలలో చదివి చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు సంపాదించిన వారిని ఈ కార్యక్రమంలో భాగంగా అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆకలి ...అనాథ జీవితం

**చివరకు టాయిలెట్ లోనే నివాసం**

**బతికేందుకు చోటు లేక పాడుబడిన మరుగుదొడ్డిలో**

**మానవత్వం విలవిల**

**సమాజాన్ని కలిసి వేస్తున్న నిరాశ్రయులైన బతుకు**

**మానవత్వం మట్టిలో..**

**మరుగుదొడ్డిలో మహిళా నివాసం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో వెలుగుచూసిన ఓ హృదయ విదారక ఘటన సమాజాన్ని కలచివేస్తోంది. ప్రజల వినియోగం కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ నేడు ఓ నిరాశ్రయ మహిళకు శాశ్వత ఆశ్రయంగా మారింది. చెరువు కట్ట ప్రాంతంలోని ఉపయోగంలో లేని మరుగుదొడ్డిలో ఏడాదికిపైగా జీవనం సాగిస్తున్న మహిళ పరిస్థితి సంక్షేమ పాలన, మానవత్వం, ప్రభుత్వ యంత్రాంగంపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది.తన పేరు మనిషాబాయి అని, తాను మహారాష్ట్రకు చెందినదినని చెప్పుకుంటున్న ఈ మహిళ గత కొంతకాలంగా మోత్కూర్ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ జీవిస్తోంది. మొదట్లో బస్‌స్టాండ్‌లు, దుకాణాల ముందరి వరండాలు, చెట్ల కింద రాత్రులు గడిపిన ఆమెకు చివరకు తలదాచుకునే చోటు కూడా లేకపోవడంతో చెరువు కట్టపై ఉన్న పాడుబడిన పబ్లిక్ టాయిలెట్‌నే నివాసంగా మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రస్తుతం అదే మరుగుదొడ్డి ఆమెకు ఇల్లు.. అదే విశ్రాంతి స్థలం.. అదే రాత్రి రక్షణ. అక్కడే పాత బట్టలు, ప్లాస్టిక్ కవర్లు, కొద్దిపాటి పాత్రలు పెట్టుకొని జీవనం సాగిస్తోంది. వర్షం వచ్చినా.. ఎండ మండినా.. ఆకలి వేధించినా.. అదే నాలుగు గోడల మధ్య ఆమె బతుకు పోరాటం కొనసాగుతోంది.స్థానికుల కథనం ప్రకారం కొందరు ఆమెకు అప్పుడప్పుడు ఆహారం ఇస్తుంటే, మరికొందరు అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తున్నారని తెలుస్తోంది. రాత్రివేళ ఒంటరిగా అక్కడే ఉండాల్సి రావడం వల్ల ఆమె భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మహిళగా కనీస రక్షణ లేకుండా జీవించడం స్థానికులను కలచివేస్తోంది.ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉందని స్థానికులు చెబుతున్నారు. పరిశుభ్రత లేని వాతావరణం, దోమలు, దుర్వాసనలు, సరైన ఆహారం లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. మానసిక స్థితి కూడా పూర్తిగా సాధారణంగా లేదని కొందరు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు వైద్య శాఖ గానీ, మహిళా సంక్షేమ శాఖ గానీ, మున్సిపల్ అధికారులు గానీ స్పందించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఇక్కడ నిత్యం అధికారుల, ప్రజాప్రతినిధుల హడావిడినే..**

.ప్రతిరోజూ ప్రజాప్రతినిధులు, అధికారులు రాకపోకలు సాగించే ప్రాంతంలోనే ఈ దృశ్యం కనిపిస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పే ప్రభుత్వాలు.. నిరాశ్రయుల కోసం ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రకటించే అధికారులు.. ఓ మహిళ మరుగుదొడ్డిలో నివసిస్తున్న దుస్థితిని ఎందుకు గుర్తించలేకపోయారనే ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి.భిక్షాటన చేస్తే మనిషికి గౌరవంగా జీవించే హక్కు ఉండదా?నిరాశ్రయ మహిళల కోసం ప్రభుత్వ ఆశ్రయ గృహాలు ఎక్కడ?మహిళా భద్రతపై మాట్లాడే నాయకులకు ఈ మహిళ కనిపించలేదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొందరు సామాజిక కార్యకర్తలు వెంటనే స్పందించి ఆమెను రక్షి త ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**పాలకులు ఎలా స్పందిస్తారో...**

సామాజికవేత్తల అభిప్రాయం ప్రకారం ఇది కేవలం ఒక్క మహిళ సమస్య మాత్రమే కాదు.. సమాజం అంచుల్లో బతుకుతున్న నిరాశ్రయుల అసలు జీవన చిత్రమని అంటున్నారు. అభివృద్ధి, సంక్షేమం, మహిళా సాధికారత వంటి పదాలు కేవలం సభల ప్రసంగాల్లో కాకుండా వాస్తవ జీవితాల్లో కనిపించాలంటే ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి ఆ మహిళకు ఆశ్రయం, ఆహారం, వైద్య సాయం అందించడంతో పాటు ఆమె కుటుంబ వివరాలు సేకరించి పునరావాసం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.చెరువు కట్టపై మరుగుదొడ్డిలో జీవిస్తున్న ఈ మహిళ కథ.. అభివృద్ధి నినాదాల వెనక దాగి ఉన్న సమాజపు చేదు నిజాన్ని మరోసారి బయటపెట్టింది.

# వై టి పి ఎస్ లో అగ్నిప్రమాదం .

**.దగ్ధమైన కేబుళ్ళు, ఆస్తి నష్టం**

**3 రోజుల క్రితమే ఉత్పత్తి ప్రారంభించిన 3వ యూనిట్ .**

**.సిబ్బంది అప్రమత్తతో తప్పిన పెను ముప్పు**

మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని ప్రతిష్టాత్మక యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ( వై టి పి ఎస్ )లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మూడు రోజుల క్రితమే ఉత్పత్తి ప్రారంభించిన 3వ యూనిట్లో విద్యుత్ ఆయిల్ లీకేజ్, షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం.

షార్ట్ సర్క్యూట్ జరిగిన వెంటనే దట్టమైన పొగలు, మంటలు వ్యాపించడంతో ప్లాంట్‌లో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ప్రమాదం గుర్తించిన అధికారులు అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం చేయగా ఫైర్ సేఫ్టీ పరికరాల సహాయంతో మంటలను వెంటనే అదుపులోకి తెచ్చారు. దీంతో మంటలు ఇతర విభాగాలకు వ్యాపించకుండా అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అధికారుల అప్రమత్తతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కంట్రోల్ కేబుల్స్,వాల్వ్ లు దెబ్బతిన్నప్పటికీ మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా సకాలంలో చర్యలు తీసుకోవటంతో ప్రధాన యంత్రాలకు ముప్పుతప్పింది. పంపు వద్ద ఆయిల్



లీకేజీ కావడం, షార్ట్ సర్క్యూట్ జరగటం వల్ల ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అంచనావేసిన అధికారులు,విచారణ చేపట్టారు. మూడు రోజుల క్రితమే మూడవ యూనిట్ సి ఒడి ( సింక్రొనైజేడ్) పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించగా స్వల్ప వ్యవధిలోనే ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం. గతంలో కూడా యూనిట్ 1 లో అగ్ని ప్రమాదం జరిగి భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. 4000 మెగా యూనిట్ల ఉత్పత్తి సామర్థంతో చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ లో 8 యూనిట్ల ఉత్పత్తి సామర్థం గల 5 యూనిట్లను నిర్మిస్తున్నారు. దీనిలో 1, 2,4వ యూనిట్ల లో ఉత్పత్తి ప్రారంభం కాగా, మూడు రోజుల క్రితమే మూడవ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. మిగిలిన 5వ యూనిట్ త్వరలో పూర్తి కానుంది. 29వేల కోట్లతో ప్రారంభించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్ణీత సమయానికి పూర్తి కాకపోవటంతో పాటు, ప్రభుత్వాలు మారటం, యంత్రాల ధరలు పెరగడంతో అంచన వ్యయం దాదాపు 55 వేల కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. దీనికి తోడు వరుస ప్రమాదాలతో వ్యయం మరింతగా పెరిగి.ప్రభుత్వానికి గుదిబండలా తయారవుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.



# సుందరయ్య నగర్‌లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్...

**65 ద్విచక్ర వాహనాలు, 10 ఆటోలు సీజ్...**

**నలుగురు అనుమానితుల గుర్తింపు.**

సూర్యాపేట, మే 17 (ప్రభాత వార్త) :

శాంతి భద్రతల పరిరక్షణ, అనుమానిత వ్యక్తుల కదలికల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా సూర్యాపేట పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ నేతృత్వం వహించారు.సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీల్లో కాలనీలోని ప్రతి ఇంటిని పరిశీలించారు. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఆశ్రయం



పొందారా, దొంగతనాలకు సంబంధించిన వాహనాలు ఉన్నాయా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు.కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి నిర్ధారణ లేకుండా ఇళ్లు అద్దెకు ఇవ్వవద్దన్నారు.ప్రతి వాహనానికి సరైన పత్రాలు ఉండాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటి సరఫరా లేదా వినియోగంపై సమాచారం అందించాలని కోరారు.గంజాయి అలవాటు నుంచి బయటపడేందుకు జిల్లా ఆసుపత్రిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్డన్ అండ్ సెర్చ్‌లో భాగంగా పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని సుమారు 65 ద్విచక్ర వాహనాలు, 10 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను తనిఖీ చేయగా, గతంలో నేరాలకు పాల్పడిన నలుగురిని గుర్తించినట్లు డీఎస్పీ వెల్లడించారు. పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఏడుకొండలు, మహేందర్ నాథ్, శివతేజ, ఐలయ్య, బాలు నాయక్, సైదిరెడ్డి, కనకరత్నం, వెంకన్న, ఏఎస్ఐలు నరేందర్ రెడ్డి, ముత్తయ్య, వెంకన్నతో పాటు స్పెషల్ పార్టీ, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మోతె మండలంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యటన

మోతె, మే 17 ప్రభాత వార్త ..

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు మామిళ్ళగూడెం గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం 1.30 గంటలకు మోతె స్వస్తిక్ ఫంక్షన్ హాల్లో హైదరాబాద్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొంటారు.తదుపరి మధ్యాహ్నం 2 గంటలకు మోతె మండల కేంద్రంలో నూతన జిల్లా సహకార సంఘం బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 2.30



గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించనున్నారని,ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ అనుబంధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# టీజీఈఏపీ సెట్లో “శ్రీనలంద” సత్తా...

**- రాష్ట్రస్థాయి 340 ర్యాంక్‌తో యల్దండి కౌశిక్ చరణ ప్రభంజనం...**

**- విద్యార్థిని అభినందించిన సంస్థ చైర్మన్ ఎంవి చౌదరి**



లక్షీ మ్రదేవిపల్లి, మే 17 ప్రభాతవార్త:

విద్యాప్రమాణాల్లో కొత్త రికార్డులను సొంతం చేసుకుంటున్న కొత్తగూడెం శ్రీనలంద జూనియర్ కాలేజీ తాజాతెలంగాణ ఈఏపీ సెట్లో సైతం తన సత్తాను చాటుకుంది. శ్రీనలంద జూనియర్ కాలేజీ విద్యార్థి యల్దండి కౌశిక్ చరణ్ రాష్ట్రస్థాయిలో 340 ర్యాంక్ను సాధించాడు. ఈ మేరకు కౌశిక్ చరణ్ను విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ చౌదరీ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ ఎం. చైతన్య కృష్ణ, డైరెక్టర్ ఎం ప్రణవ్ కృష్ణ గారు మరియు కళాశాల అధ్యాపకబృందం పాల్గొన్నారు. ఇటీవల ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో సైతం కొత్తగూడెం శ్రీనలంద జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థి పరిమి చరణ్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ 469 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ను సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ చౌదరి మాట్లాడుతూ... కొత్తగూడెం ప్రాంతాన్ని విద్యాప్రమాణాలకు నెలవుగా మార్చాలనే తపనతోనే 34 సంవత్సరాల విద్యా అనుభవం ఉన్న శ్రీనలంద విద్యాసంస్థలు అత్యుత్తమ విద్యాబోధనను ఈ ప్రాంత విద్యార్థులకు చేరువ చేస్తున్నాయన్నారు. అకుంటిత దీక్షతో అధ్యాపకబృందం చేస్తున్న కృషి, క్రమశిక్షణతో విద్యార్థిలోకం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనమే ఈ ర్యాంకులు అని కొనియాడారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందేందుకు జెఇఇ, నీట్ వంటి ప్రవేశపరీక్షల్లో సత్తా చాటేలా ఈ ఏడాది నుంచి శ్రీనలంద విద్యాసంస్థల్లోనే ప్రత్యేకంగా కాంపిటేటివ్ ఓరియంటేషన్ (సీఓ) అకాడమీని కూడా ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రసిద్ధి చెందిన విద్యాసంస్థల్లో బోధనానుభవం ఉన్న అధ్యాపకబృందాలను తీసుకువచ్చి, ఈ సీఓ అకాడమీలో విద్యార్థులకు ధీటైన తర్ఫీదును, జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాబోధనను అందించబోతున్నామని, ఇది కొత్తగూడెంకే ఒక వరం అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇకపై విద్యాసుగంధాలు వెల్లివిరిసేలా, అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఇక్కడి నుంచే విద్యార్థులు ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రదేశాలు సాధించేలా మొట్టమొదటి సారిగా ఈ ప్రాంతంలో ఏర్పాటవుతున్న సీఓ అకాడమీ విద్యార్థుల జీవితాల్లో పెను మార్పులు తీసుకురాబోతోందని అన్నారు. శ్రీనలంద విద్యాసంస్థల విద్యార్థులు సాధిస్తున్న ఈ విజయాలు తమపై మరింత బాధ్యతను పెంచుతున్నాయని పేర్కొన్నారు.




# కేంద్ర పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి...

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా డిమాండ్**

లక్ష్మీదేవిపల్లి, మే 17 ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై అదనంగా మూడు రూపాయలు పెంచడం అత్యంత దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఈ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. “ఇప్పటికే ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న సామాన్యుడిపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ధరల భారాన్ని మోపింది. డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి.“ అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, నిరుపేద కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఇలా ధరలు పెంచుకుంటూ పోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గౌస్ పాషా స్పష్టం చేశారు.

# నల్గొండలో జరిగిన ఆసిఫ్ వివాహ వేడుకలో పాల్గొన్న కొత్వాల దంపతులు

పాల్వంచ,మే 17,ప్రభాతవార్త :



పాత పాల్వంచకు చెందిన వ్యాపారవేత్త సయ్యద్ యాకూబ్ (పాన్ షాప్ యాకూబ్), నజీర్‌ల సోదరుడు సయ్యద్ వజీర్ కుమారుడు సయ్యద్ ఆసిఫ్ వివాహ వేడుక నల్గొండ పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి కొత్తగూడెం కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలదేవి దంపతులు వివాహ వేడుకకు హాజరై నవదంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా సత్యనారాయణ (చిన్న బాబు), సయ్యద్ యాకూబ్, వజీర్, నజీర్ చిన్నపండు, మురారి తదితరులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ, మే 17,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే పరిసర గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని తమ కోరికలు తీర్చాలని ప్రార్థిస్తూ బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించుకుని భక్తులు అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీకుమారి పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమాల వివరాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎఫ్ సెట్‌లో ఓకే ఇంట్లో ఇద్దరికీ ర్యాంకులు...

చంద్రుగొండ ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలంలోని ఆర్ఎంపి వైద్యులు ఉసికల దయాకర్ ఇద్దరు పిల్లలు ఎఫ్ సెట్ ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ ఎంట్రన్స్ ఫలితాలు ఆదివారం విడుదలైన విషయం విధితమే మండల కేంద్రం చంద్రుగొండకు చెందిన ప్రైవేట్ హెల్త్ ప్రాక్టీషనర్ దయాకర్ కుమార్తె గాయత్రి 162వ ర్యాంక్ కుమారుడు జితేందర్ 889వ ర్యాంకు సాధించారు ర్యాంకులు సాధించిన ఇద్దరినీ చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి తో పాటు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు స్థానికులు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.





# కిక్ బాక్సింగ్‌లో రాణించిన విద్యార్థులను సత్కరించిన కొత్వాల దంపతులు

పాల్వంచ, మే 17,ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి పుట్టిన ప్రాంతానికి వన్నె తేవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 9, 10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో పాల్వంచ 2వ డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన బొమ్మా రోజస, బొమ్మా తాన్వి సోదరీమణులు వివిధ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి బంగారు పతకాలు గెలుచుకుని జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు తమ తల్లిదండ్రులతో కలిసి పాత పాల్వంచలోని కొత్వాల నివాసానికి వెళ్లి ఆశీర్వాదం పొందారు. విజేతలను కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాల్వంచ ప్రాంతానికే గర్వకారణమన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు బొమ్మా స్రవంతి, బొమ్మా రామ్ కిరణ్‌తో పాటు శిక్షణ అందించిన పాల్వంచ ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ కొనే సూరిబాబును అభినందించారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 327 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మజీద్, సతీష్, మల్లేష్, నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల వేడుకలో సీనియర్ అసిస్టెంట్‌లు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం...

రుద్రంపూర్, మే 17 ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ ఏరియాలో ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న, జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు విజయవంతంగా సీనియర్ అసిస్టెంట్ స్థాయికి చేరుకుని 2016 నుండి 2026 వరకు పదేళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్పొరేట్ ఏరియాలో పనిచేస్తున్న 2016 బ్యాచ్ ఉద్యోగులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం కొత్తగూడెం ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహోద్యోగులు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్స్ గా కాకటి రాజేష్, జక్కుల రంజిత్ కుమార్, కరుణాకర్ రెడ్డి, బోడ రాజేంద్రప్రసాద్, రాజ్ తిలక్, పోలంపల్లి నరేష్, గోపి, శేఖర్, శ్రీ దివ్య, ప్రత్యూష, నవ్య భవాని నిర్వహించారు.



# కాంట్రాక్టర్‌ల కనుసన్నల్లో పలు చేపల సొసైటి చెరువులు...!

- ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నట్లు సొసైటీ ?
- చోద్యం చూస్తున్న మత్యశాఖ అధికారులు...?
- సభ్యుల్లో సగం మంది అనర్హులే?

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని కొన్ని చేపల సొసైటీలలోని చేపల



పెంపకాన్ని సభ్యులు పెంచాల్సి ఉండగా... నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్ ద్వారా చేపల పెంపకాన్ని చేస్తున్నట్లు బాహాటముగా చర్చ జరుగుతుంది ఇది సొసైటీ నియమ నిబంధనలకు విరుద్ధం,హరిజన ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ 249 (బ్బీ) కలకోట లో కూడా ఇదే తంతు కొనసాగుతుంది,జలపుష్పాల పెంపకం ద్వారా ఆర్థిక ప్రగతి సాదించాలన్న ప్రభుత్వ ఆలోచనకు నకిలి సభ్యులు కాంట్రాక్టర్ తో కుమ్మకై సభ్యుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అధిక లాభాలు పొందుతున్నారని ప్రజలు చర్చించుకొంటున్నారు,ప్రతి సంవత్సరం సొసైటీ సభ్యులకు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే చేప పిల్లలను పంపిణీ చేస్తుంది, వాటిని చెరువుల్లో పెంచి అమ్ముకొనడం ద్వారా జీవనం కొనసాగించాలని ఉచితముగా ఇస్తుంది, కొన్ని సొసైటీలలో మోపెడ్ లను, వలలను, వాహనాలను ఐసు బాక్స్ లును సబ్సిడీతో పంపిణీ చేసింది వాటిని ఇక్కడ పంపిణీ చేసింది అంతేకాకుండా ప్రధాన మంత్రి మత్య సంపద యోజన , రాష్టీయ కృషీ యోజన,నీలి విప్లవం పధకాల క్రింద ప్రభుత్వం సహాయం చేస్తుంది వీటిని సహితం కొందరు అక్రమంగా పొందారని ఆరోపణలు ఉన్నాయి , వీటిని ఆసరా చేసుకొని కాంట్రాక్టర్ నకిలీ సభ్యులు నిధులు కొళ్లగొట్టి ఆస్తులు కూడబెట్టారని బహాటముగా చర్చిస్తున్నారు, ఏమి వ్యాపారాలు ఆస్తులు ఉద్యోగాలు లేనివారు రాత్రికి రాత్రే ఎకరాల పొలాలు ఎలా కొంటారని ప్రజలు చర్చించుకొంటున్నారు,వీరికి మత్య శాఖ అధికారులు అండలు బాగా ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి,సమస్యలు పై స్థాయికి చేరకపోవడంతో జిల్లా అధికారులుకు తెలియకుండా ఏమి జరగదని అందరు



అనుకొంటున్నారు,రాష్ట్ర మత్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఖమ్మం జిల్లా లో బోనకల్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ పధకాలు నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

### - అధిక లాభాలకోసం నీటిని వృధా చేయిస్తున్న కాంట్రాక్టర్..

కాంట్రాక్టర్ పెట్టిన పెట్టుబడి రాబట్టుకోవడం కోసం పూర్తిగా నీటిని తీసి అడుగుపట్టుతో సహా పట్టుకోవడం ద్వారా మిగులు లాభాను అర్జించాలని అత్యాశతో భూగర్భ జల ఒనరులను నిర్వీర్యం చేస్తున్నాడని ప్రజలు ఆందోళన చెందుతున్నారు, నీటిపారుదల శాఖ అధికారులు స్థానిక చెరువులను పరిరక్షి ంచాల్సి ఉండగా నిండు వేసవిలో అర్ధరాత్రులు అక్రమంగా నీళ్లను వృధాగా తీయిస్తున్న ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉండటం వారి బాధ్యత రాహిత్యానికి నిదర్శమని స్థానికులు ఆరోపిస్తున్నారు,ఆచరణలో మాత్రం గుత్తేదారికి సభ్యులు మధ్య కాంట్రాక్ట ఒప్పందం ప్రకారం మొత్తంగా తీర్మానము చేయడం ద్వారా జలపుష్పాలు వేట కొనసాగుతుండటం విశేషం.,పేరుకు సొసైటీ పెత్తనం అంతా దళారులదే కావడంతో వారిదే ఇష్టారాజ్యంగా ఉంది.

### - సభ్యుల్లో సగం మంది అనర్హులే?

స్థానిక కలకోట హరిజన మత్య పారిశ్రామిక సహకార సంఘంలో సింహాభాగం అర్హత లేని సభ్యులు ఉన్నారని ప్రజలు చర్చించుకొంటున్నారు, ముఖ్యంగా వికలాంగుల పెన్షన్ పొందుతున్నవారు, వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నవారు, మీసేవ నిర్వాకుడు ఒక ప్రభుత్వ ఉద్యోగి సహితం అడ్డదారిలో సొసైటీ సభ్యత్వం పొందినారని ప్రజలు చర్చించుకొంటున్నారు బోగస్ సభ్యులు ఉండటం వలన వయస్సు అయిపోయినవారు అక్రమార్కులు ఉండటం వలన యువకులు చేపల వేట వచ్చిన వారు సభ్యత్వాలు కోసం ఎదురు చూస్తున్నారు, జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి భోగస్ సభ్యులను గుర్తించి వారిని తొలగించి అర్హత కలిగిన వారికి సభ్యత్వాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు..

# ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమైన వివోఏలు..

- జిల్లాలో 18 వేల మంది సమ్మె కు వెళ్లనున్న వైనం...
- చాలీచాలని జీతాలతో జీవితాలు అడుగంటి పోయాయని ఆవేదన
- అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నత కల్పించాలి...
- వెట్టి చాకిరి చేసి రోగాలు పాలవుతున్నామని ఆందోళన
- వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ డిమాండ్
- నేటి నుంచి జిల్లాలో సమ్మెబాట

**చింతకాని ప్రభాతవార్త మే 17 :** మహిళలని కోటీశ్వరులు గా చేయాలనే ప్రభుత్వ లక్ష్యం దేవుడేరుగు కానీ కనీసం వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేపించుకుంటూ నానా అవస్థలు పేడుతున్నరని కనీసం పట్టించుకునే నాథుడు లేదని ప్రభుత్వంపై యుద్ధానికి వివోఏలు సిద్ధమయ్యారు రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ సేర్ఫ్ లో పనిచేస్తున్న వివోఏలు తమ హక్కుల సాధనకై నేటి నుండి సమ్మెబాట పట్టానున్నారు జిల్లాలో ఐకేపి డిఆర్డిఏ సేర్ఫ్ ద్వారా గ్రామ సమాక్యలో గ్రామదీపిక లుగా 18 వేలమంది పనిచేస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామ దీపికలుగా గ్రామ సమైక్యల ద్వారా మహిళలకు సేవలు అందిస్తూ మహిళా సాధికారతలో వారంతు కృషి చేస్తున్నారు కానీ వారికి చాలీచాలని జీతంతో కుటుంబాలు గడవక రోడ్డున పడిన పరిస్థితి కోకొల్లలుగా ఉన్నాయి వివో ఎలా జీవిత ప్రయాణంలో అనేక దౌర్భాగ్య పరిస్థితులు ఘటనలు ఎదురైన సందర్భలు లేకపోలేదు అనేక సంవత్సరాల నుంచి గ్రామంలో చిన్న సంఘాల గ్రూపులన్నిటిని బలోపేతం చేస్తూ మహిళలందరూ అభివృద్ధి చెందే విధంగా వీరి కృషి వర్ణించలేని చెప్పవచ్చు జీతాలు లేక కుటుంబాన్ని పోషించుకోలేక నానాఅవస్థలు పడుతున్నామని వాళ్ళు బహిరంగంగానే మొరపెట్టుకుంటున్నారు మహిళలందరినీ మహరాణులుగా చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం అందులో పనిచేస్తున్న వివోఏలకు వేతనం ఇవ్వకుండా ఉంటుందని ఐకెపి వివో ఎ జేఏసీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివో ఎ కుఉద్యోగ భద్రత కల్పించకుండా ..చనిపోతే కనీసం కుటుంబానికి ఆసరాగా ఉండే ఇన్సూరెన్స్ కూడా కల్పించటము లేదని పని భారం తగ్గించడం లేదని పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి సమస్యలపై తక్షణమే ప్రభుత్వం స్పందించి 20 వేల రూపాయల జీతం ప్రకటించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ అవకాశం కల్పించి , అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని ట్యాబ్ సౌకర్యం కల్పించి 58 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## పోచంపల్లి విద్యార్థులకు నగదు పురస్కారం

**మానకొండూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలు విచ్చేసినా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, డిప్యూటీ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయి లో అత్యుత్తమ మార్కులు 576 సాధించిన మానకొండూర్ మండలం పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని కొత్తకొండ శ్రీజ రూ. పదివేలు నగదు పురస్కారం, ప్రశంషా పత్రం, అలాగే ఇంటర్ బైపీసీ లో 986 అత్యుత్తమ మార్కులు సాధించిన రక్షి త రూ.5000 నగదు పురస్కారం, ప్రశంస పత్రంను అందచేశారు. .అదేవిదంగా పదవ తరగతి ఫలితల్లో 100 శాతం ఉత్తిర్ణత సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు లను వారు అభినందించి, ప్రశంస పత్రం అందజేశారు




## 19న రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్‌పై సదస్సు

- మధిరలో తొలి జాతీయ సదస్సు
- హాజరుకానున్న కేంద్ర కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం
- విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

నూతి సత్యనారాయణ

**మధిర మే 17 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయి నిర్మాణాత్మక



బలోపేతంలో భాగంగా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ (ఆర్ జి పి ఎస్) తొలి సదస్సును ఈ నెల 19 నిర్వహించనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదివారం మధిర పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచుల విధులు బాధ్యతలు పంచాయతీలకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నిధుల కేటాయింపు తదితర అంశాలపై ప్రత్యేకమైన ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయిలో విస్మృత ప్రచారం నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే బాధ్యులు ఎంపీ రాహుల్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తొలి సదస్సును తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని నూతి తెలిపారు. అయితే ఈ సరస్సును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విన్నపం మేరకు నియోజకవర్గ పరిధిలో మండల పరిధిలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఈనెల 19న నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు మున్సిపల్ చైర్పర్సన్ లు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు ఆర్జీ పిఎస్ జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర పిసిసి కమిటీ బాధ్యులు హాజరవుతారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ జిల్లా టాపర్ కు సన్మానం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

రాష్ట్ర ప్రభుత్వము, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో చిగురుమామిడి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో 465/470 సాధించి జిల్లాలోనే టాపర్ గా నిలిచిన ఆవేటి కీర్తనను శాలువా, ప్రశంసా పత్రం,మెడల్ తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రాముఖ్యత, తెలంగాణ ప్రభుత్వము విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వి ఆంజనేయరావు మాట్లాడుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# నూతన ప్రాజెక్టులను తీసుకొచ్చి సంస్థ మనుగడను కాపాడాలి

- జెన్కో నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వెంటనే వసూలు చేయండి
- వాస్తవ లాభాలను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలి
- ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్

**కొత్తగూడెం, మే 17 ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై ఇటీవల డైరెక్టర్ (పా)తో జరిగిన చర్చల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య పాల్గొన్నారు. ఆదివారం ఉదయం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని చర్చల వివరాలను నాయకులకు వెల్లడించారు. అదేవిధంగా సింగరేణి గనుల్లో ఉత్పత్తి టార్గెట్ కోసం కార్మికుల పై ఒత్తిడికి జీవో ల జారీనీ మానుకోవాలి,కనీస సౌకర్యాలు, కొత్త యంత్రాలు లేకుండా ఉత్పత్తి పై ఒత్తిడి కి మల్టీ డిసిప్లినరీ కమిటీలు సరైన పద్ధతి కాదు అని అన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించకుండా యాజమాన్యం మభ్య పెడుతుందని మండిపడ్డారు. అదేవిధంగా మెడికల్ బోర్డ్ పై చర్చల్లో యాజమాన్యం ఒప్పుకున్న విధంగా, పాత పద్దతి లో మెడికల్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. పాత గనులు మూతబడుతున్నాయని, ఓబీ లను సింగరేణి టేక్ ఓవర్ చేసుకొని సంస్థ మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో సింగరేణి ప్రాజెక్ట్ ల పై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని యాజమాన్యాన్ని కోరారు,మరియు అధికార పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి తప్పుడు ప్రచారాలతో కార్మికులను మభ్యబెడుతున్నారని, అదే విధంగా కేంద్రం నూతన లేబర్ కోడ్ లను సింగరేణి లో వ్యతిరేకిస్తున్నాం ముక్తకంఠంతో తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీ డిపార్ట్మెంట్ మీటింగ్ లో పనిగంటలు పెంపు చేసి కార్మికుల మీద పని భారం మోపడం కాదు ముందు మన్ పవర్ పెంచి పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను సమకూర్చాలని అన్నారు. ఐఎన్టీయుసి నాయకులు కాంగ్రెస్ మంత్రుల వద్ద ఫోటోలకు పోజులు ఇస్తూ ఉత్తిమాటలు చెప్తూ మభ్యపెట్టుడు కాదు అధికార పార్టీగా ఉన్నమేరు సింగరేణికి జెన్కోల నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వసూలు చేయాలని సవాల్ విసిరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తూ సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తుందని కావున కార్మికులు గమనించాలని కోరారు,ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.







చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## విద్యతో విజయం..
## నైపుణ్యంతో స్వయం ఉపాధి...

**పాల్వంచ, మే 17,ప్రభాతవార్త:**




తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఆటానమస్),పాల్వంచలో నిర్వహించిన ఎడ్యుకేషన్ వీక్ వాలెడిక్టరీ కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశ్రమల కేంద్రం పరిశ్రమల ప్రోత్సాహక అధికారి పృద్విరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్టార్టప్‌లు,స్వయం ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.నృత్య కళాకారిణులు యాగ్నిక,చెట్టుపల్లి లహరి,క్రీడల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన పి. సాయివర్ధన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకం ప్రచురించిన హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీమతి అరుణకుమారిని కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి, గణితం అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పొట్లపూవు శ్రీనివాసరావు, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ కోటగిరి రాంబాబు, జువాలజీ లెక్చరర్లు డాక్టర్ యన్. శ్రీదేవి, దారబోయిన రాజ్‌కుమార్, డైరీ సైన్స్ లెక్చరర్ హారికతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతం కావడం పట్ల కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు

**కొత్తగూడెం టౌన్, మే 17 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడంపై ప్రజా సంఘాలు బగ్గుమన్నాయి. సిపిఐఎంఎల్ మాస్ లైన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) పార్టీ కార్యాలయం నుండి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆటో ట్రాలీకి తాడు కట్టి లాగి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ టీయూసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, ఉపాధ్యక్షుడు గోపాలరావు లు మాట్లాడుతూ... బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు మే 15 ఉదయం 6 గంటలకు సామాన్యుడు నిద్ర లేచేసరికి భారీగా పెట్రోల్, డీజిల్ పై 3 రూపాయలు పెంచి అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చినది. ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం, హార్మోజ్ జలసంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ.. 2014లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు 70 రూపాయలు ఉండగా.. 2026 నాటికి 114 రూపాయలకు, డీజిల్ 60 రూపాయలు ఉండగా.. 98 రూపాయలకు పెంచి ఈ 12 సంవత్సరాల కాలంలో 25.30 కోట్ల రూపాయలు భారత దేశ ప్రజలపై భారం వేసిందని అన్నారు. 145 కోట్ల ప్రజలపై, వ్యవసాయ రంగం, రవాణా, తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి అని, యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.. రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై.. మోడీ మౌనం దేనికి సంకేతాలు అర్థం చేసుకోవాలన్నారు. నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని, ప్రజలంతా వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైగోపాలరావు. టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్‌ఎం, రాజశేఖర్, బైరి వెంకన్న, శీను, పిఓడబ్ల్యూ నాయకురాలు జ్యోతి, నరసింహారావు, మంగమ్మ పాల్గొన్నారు.




# పొదుపు సూత్రాలు ప్రజలకేనా ప్రధాన మంత్రికి వర్తించవా..

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై ప్రభావం...
- పెట్రోల్,డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన




**కొత్తగూడెం టౌన్, మే 17 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి మోడీది స్వదేశీ నినాదం విదేశీ వ్యామోహం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఆటో కి తాడు కట్టి లాగుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మోడీ తాను వేసుకునే కోర్టు తాగే నీళ్ల చేతులు పెట్టుకునే వాచి విదేశీ వాడుతూ ప్రజలకు మాత్రం స్వదేశీ నినాదం ఇస్తున్నారని మోడీ స్వదేశీ నినాదం పొదుపు సూత్రాలు సామాన్య ప్రజలకేనా ఆయనకు వర్తించవా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు మంత్రంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ, గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా, సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు.ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపు మంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. తాను విశ్వగురు అని డాంబికలు పలికే మోదీ గారు యుద్ధాన్ని ఆపి అమెరికా మీద ఒత్తిడి తెచ్చి హార్మోజ్ జల సంధిని తెరిపించలేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు నందిపాటి రమేష్ నాగకృష్ణ సతీష్ బాలకృష్ణ రాములు సలీం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎస్. ఎప్ సెట్ ఫలితాల్లో హార్వెస్ట్ అగ్రశ్రేణి ర్యాంకులు



**ఖమ్మం విద్యా విభాగం మే 17, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు.202627 విద్యాసంవత్సరానికి గానూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ చదువుకొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష లోతమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగానూ 275 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా, చామర్తి క్రిష్ణమాధుర్ 152వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. ఎం.సాయిచరణ్ 554వ ర్యాంకు, చామర్తి క్రిష్ణ మనోజ్ఞ 776వ ర్యాంకు, బి. స్ఫూర్తి 1098వ ర్యాంకు, కె. లోకేష్ 1256వ ర్యాంకు, సి.హెచ్. దుర్గా ప్రసాద్ 1575వ ర్యాంకు, పి. అన్విదా రెడ్డి 1786వ ర్యాంకు, వి. జగత్ 1920వ ర్యాంకు, టి. వివేకనందు 2163వ ర్యాంకు, పి.గోవర్షా 2753వ ర్యాంకు, కె. సాయిభార్గవి 2870వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎం.పి.సి విభాగంలో 5 వేల లోపు 15 మంది, 10వేల లోపు 33 మంది, 20వేల లోపు 69 మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు సాధించిన 93 మంది టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. తమ కళాశాల నుండి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 95శాతం మంది ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు అర్హత సాధించడం జరిగిందన్నారు.బై.పి.సి విభాగంలో జె. పూజిత 986వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. తదుపరి బి.శ్రీహర్షిణి 3206 వ ర్యాంకు, వి.సత్యదీప్ రెడ్డి 3493వ ర్యాంకు, సిమ్రాన్ కౌసైన్ 3970వ ర్యాంకులు సాధించారన్నారు. ఖిహార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రాణాపాయంగా ఉంది..!!

**- బెనిఫిట్స్ డబ్బులు ఇవ్వండి ఆదుకోండి.!!**

**- విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెచ్ఎం**

**చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన**




**ఖమ్మం మే 17 ప్రభాతవార్త:**

ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ సంవత్సరం క్రితం పదవి విరమణ పొందిన తనకు ప్రాణాపాయ ఏమైనా క్యాన్సర్ తో పాటు ఇతర అనేక వ్యాధులు వ్యాపించాయని, చేతిలో చిల్లి గవ్వ లేక, ప్రభుత్వం నుంచి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులు రాక చికిత్స చేయించుకునే పరిస్థితి లేకుండా పోయిందని రిటైర్డ్ హెచ్ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జడ్పీ జిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ సంవత్సర కాలం క్రితం రిటైర్మెంట్ అయ్యానని, రిటైర్మెంట్ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక రకాల బెనిఫిట్స్ డబ్బులు దాదాపు 60 లక్షలు రావాల్సి ఉందని, నేటికీ కూడా డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగోలేదని, గుండెకు రక్తప్రసరణ సక్రమంగా లేక రెండు స్టంట్ లు వేశారని, ఇవి కాక ఫ్యాంక్రియా , క్యాన్సర్ తోపాటు అనేక వ్యాధులు వ్యాపించినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. తన వద్ద ఉన్న డబ్బుతో చికిత్స కు ఖర్చు చేయడం జరిగిందని, ప్రస్తుతం క్యాన్సర్ కు, ఇతర వ్యాధులకు చికిత్స చేయాలంటే వైద్యులు దాదాపు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపినట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని అనేక ఆసుపత్రులలోను ఖమ్మంలోని పలు ఆసుపత్రులలో చికిత్స కోసం వైద్యులను సంప్రదించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నానని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, డీఈవో ఇతర ఉన్నతాధికారులు స్పందించి తనకు రావాల్సిన బెనిఫిట్స్ డబ్బులను సకాలంలో ఇప్పించి చికిత్సకు కావాల్సిన డబ్బులను అందించి తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకున్నారు.ఈ విలేకర్ల సమావేశంలో ఎం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురుప్రసాద్, జిల్లా అధ్యక్షులు మాడుపల్లి బాబు, అల్లంకి జయపాల్, ఎం ఈ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు తెల్లపూట జమాలయ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు బాబు, ప్రధాన కార్యదర్శి కోటపింజర రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి మురళి, కోశాధికారి దూరి జయరాజు, ప్రచార కార్యదర్శి తెల్లూరి యాదగిరి, టి జి పి ఓ ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి, ఎం ఈ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోట ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి బ్యాచ్‌లోనే స్టెమ్స్పార్క్ అద్భుత ఫలితాలు



**ఖమ్మం విద్యా విభాగం మే 17, ప్రభాతవార్త:**

శ్రీనగర్ కాలనీలోని స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు టి జి ఎఫ్ సెట్ 2026 ఫలితాలలో సంచలన విజయాలను సాధించి ప్రభంజనం సృష్టించిన మొదటి బ్యాచ్ విద్యార్థులు.టి జి ఎఫ్ సెట్ రాష్ట్ర స్థాయి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షలలో 75 మంది పరిమిత విద్యార్థులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్ ప్రతిష్ఠాత్మక విజయాలను సాధించింది. స్టెమ్స్పార్క్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సిహెచ్. వెంకటసాయి పవన్ 1013, ఎమ్. నాగస్మిత 3604, 8555478, సిహెచ్. గాయత్రి 9529, సిహెచ్. హిమజ 10914, బి. వెంకటమోహన్ తారక్ 11747, ఎమ్. ఆప్రీత మహీ 12259, బి. బ్రాహ్మణి 14884, ఎమ్ తరుణ్ సాయి 16181, ర్యాంకులతో పాటు 13 మంది విద్యార్థులు ఇరవైవేల లోపు ర్యాంకులను సాధించి విజయకేతనం ఎగురవేశారు. 57 మంది విద్యార్థులు అర్హత సాధించారు.ఈ అభినందన కార్యక్రమములో స్టెమ్స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ అతి తక్కువ విద్యార్థులతో మొదటి బ్యాచ్లోనే లో రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో అత్యద్భుత ఫలితాలను సాధించి విజేతలుగా నిలిచారు. పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసమాన్య ఫలితాలను సాధించాము. స్టెమ్ స్పార్క్ విద్యార్థులు టి జి ఎఫ్ సెట్ లోనే కాకుండా ఎన్ ఐ టి వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని, ఎన్ ఐ టి, ఐ ఐటి సీట్ల సాధనే లక్ష్యంగా క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన చేస్తున్నామని తెలిపారు. ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు.




## ఎఫ్ సెట్ ఫలితాలలో రెజొనెన్స్ జయకేతనం

**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:**



ఆదివారం ప్రకటించిన తెలంగాణ ఎఫ్ సెట్ ..2026 ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ ఫలితాలలో రెజొనెన్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు.ఇంజనీరింగ్ విభాగంలో ఎల్. రామ్మోహన్ రెడ్డి 591, ఎండి. నిఖత్ పర్వీన్ 868, కె.సంతోష్ 1772,ఎం.హారిక 2387, ఎం. మోక్షి త 3349, ఎస్. లిఖిత4286, జి. భరత్ చంద్ర 5470, ఎం.మన్వితా శ్రీ 5871, బి.సంయుత 6723 మరియు అగ్రికల్చర్ విభాగంలో కె. సింధు 673, ఎం. పద్మ వచన్ 1979,కె.హారిక రెడ్డి 2121, విష్ణు 3295, కె. నవ్య 4971, టి. శ్రీ లహరి 6987, సి. హెచ్. ధన్యత 9002, షేక్. రంషా రూహి 9136 వంటి ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె. శ్రీధర్రావుమాట్లాడుతూ.. ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోదనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ, ఇంటర్ తో పాటే జేఈఈ, ఐ ఐ టి, నీట్, వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్రెడ్డి అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు: డిఆర్డిఓ శ్రీరామ్

**- జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ నమోదు చేసుకున్న వారికి అవకాశం**

**ఖమ్మం, మే 17, ప్రభాతవార్త:** జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించే అవకాశం ఉన్నందున, జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ ప్రక్రియ నమోదు చేసుకున్న వారికి పనులు కల్పిస్తున్నట్లు ఇట్టి అవకాశాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం 63 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని, మే 16న పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు 16.76 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉద్యానవన పంటల సాగు క్రింద మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, వెదురు, జీడిమామిడి, మునగ, కొబ్బరి, శీతాకాలం వంటి తోటల పెంపకానికి ప్రోత్సహించి రైతులకు శాశ్వత ఆదాయ వనరులను కల్పించడం జరుగుతుందని, 5 ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులనీ, జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మండల కార్యాలయంలోని ప్రోగ్రాం అధికారి, అదనపు ప్రోగ్రామ్ అధికారిని సంప్రదించాలని డిఆర్డిఓ కే.శ్రీ రామ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి జీఎంకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 17:**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామ చందర్ ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చివరి రోజు భాగంగా మణుగూరు ఏరియా జీఎం రామచందర్ ను సన్మానించుకోవడం జరిగిందని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేస్తున్నటువంటి అభివృద్ధికి, కళాశాల కు సింగరేణి సంస్థ ప్రత్యేక నిధులను కేటాయిస్తున్న తీరును గుర్తు చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం సాంబమూర్తి, బూర్గుల సతీష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎంను కలిసిన టీబీజీ కేఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 17:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం బి. శ్రీనివాస చారిని ఆదివారం ఏరియా టీ బీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. ఇటీవల ఏరియా లైజన్ ఆఫీసర్ శ్రీనివాసచారి నియామకం కావడంతో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీ బీ జీకేఎస్ బ్రాంచి నాయకులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ ఎంపీని కలిసిన ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు

**మణుగూరు ప్రభాతవార్త, మే 17:** మహబూబాబాద్ ఎంపీ పి.బలరాంనాయక్ ను మణుగూరు మండలం ముస్లింమిల్లత్ కమిటీ నాయకులు,సభ్యులు ఆదివారం మర్యాదపూర్వంగ కలిశారు.మణుగూరు మండల పరిధిలోని ముత్యాలమ్మ నగర్ లో మదారసా మదీనానగర్ లో నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో కరెంటు మెయిన్ లైను తొలిగించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సుమరు రూ.3 లక్షలు ఎంపీ గ్రాంట్ లో నుంచి ఇవ్వడానికి అంగీకరించారని ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముస్లిం సోదరులు



తరుపున ఎంపీ బలరాంనాయక్ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పాల్వంచ రాములు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 17:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరు మండలం విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్యలు కలిశారు. విప్పల సింగారంలో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 17:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ కు రూ.60 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్ ) చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎప్ సెట్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం

**సారపాక, ప్రభాతవార్త:**

సారపాక లో ని బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలలో మరొకసారి విజయకేతనం ఎగర వేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పి. జయంత్ రెడ్డి 1498 వ ర్యాంకు, పి.చంద్ర శేఖర్ 22110 వ ర్యాంకు, బి.ఎ.వీ.ఎస్.మణికంఠ 24278 వ ర్యాంకు, ఎన్.వీ.ఎస్ గణేష్ 27854 వ ర్యాంకులు సాధించగా అగ్రికల్చర్ విభాగంలో వై.వినీత 18534 వ ర్యాంకు , జి.తణ్మయి శ్రీ 25205 ర్యాంకు, పి.నాగజ్యోతి 26693 ర్యాంకులతో ముందంజలో నిలిచి బ్రిలియంట్ విద్యార్థులు మరొకసారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా++ బి ఎన్ ఆర్ మాట్లాడుతూ గ్రామీణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు బ్రిలియంట్ కాలేజ్ నందు ఎప్ సెట్ కోచింగ్ తీసుకుని 99 ఉత్తీర్ణత సాధించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ ఎప్ సెట్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటో ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ధన్యవాదములు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



B.A.V.S MANIKANTA
24278 (Engg)



P.CHANDRA SHEKAR
22110 (Engg)



P.NAGA JYOTHI
26693 (A & P)



N.V S GANESH
27854 (Engg)



G.THANMAI SRI
25205 (A & P)



Y.VINEETHA
18534 (A & P)

## మానవీయ వృద్ధుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త ,మే 17;**

మండల పరిధిలో ని సీతారామపురం గ్రామంలో గల మానవీయ వృద్ధుల ఆశ్రమంలో ఆదివారం అశ్వాపురం మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన కొడారి వెంకటేశ్వర్లు, రమాదేవిల కుమారుడు మురళీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత ఆశ్రమంలో ని వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆశ్రమంలోని వారితో కలిసి సహపంక్తి భోజనాలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన తన కుమారుడి వివాహం జరిగిందని, ఈ శుభకార్యం జరిగిన తర్వాత తొలుత వచ్చిన



పుట్టినరోజు కావడంతో ఆశ్రమంలోని వృద్ధుల నడుమ వేడుకలు జరుపుకోవాలన్న ఆకాంక్షతో ఇక్కడ పుట్టిన రోజు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో కొడారి లక్షీ ్మ ప్రసన్న, కొడారి అంకిత, పూస రమేష్, గద్దల రాము, సరిత, ప్రతాప్ ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కెజిబివి విద్యార్థిని

**– 976 మార్కులతో జిల్లా 3వ ర్యాంకు సాధించిన బి. నీలిమ**

**– డీఈఓ చేతుల మీదుగా రూ.10 వేల నగదు పురస్కారం**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కళాశాలకు చెందిన ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సర విద్యార్థిని బి. నీలిమ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 976 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు కైవసం చేసుకుని కళాశాలకు ఖ్యాతి తెచ్చింది.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్షి ్మ చేతుల మీదుగా నీలిమ రూ.10,000 నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందుకుంది.కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి మేయర్ ఇతర అధికారులు విద్యార్థిని నీలిమను ప్రత్యేకంగా అభినందించారు. కెజిబివి స్పెషల్ ఆఫీసర్ కృషిని, అధ్యాపకుల



పట్టుదలను కొనియాడారు. "ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే విద్యార్థులు కూడా అద్భుతాలు సృష్టించగలరని నీలిమ నిరూపించింది. ఇది ఇతర విద్యార్థినులకు స్ఫూర్తిదాయకం" అని డీఈఓ పేర్కొన్నారు. ఎస్ఓ పర్యవేక్షణలో అధ్యాపకులు అందించిన నాణ్యమైన విద్యా బోధన, విద్యార్థిని పట్టుదలే ఈ విజయానికి కారణమని కళాశాల వర్గాలు తెలిపాయి. నీలిమను కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థినులు అభినందనలతో ముంచెత్తారు.

# సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయం

## అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఘనంగా నిర్వహించబడుతున్న ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ - విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఘన సన్మానం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజి వాకడే మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు నిదర్శనమని, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి నంది శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడి మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్ , అశోక్ రెడ్డి దాసి శ్రీనివాస్ ఉమారాణి మహేందర్, రవీందర్, డిసిఇబి కార్యదర్శి భగవంతయ్య, ఎంఈఓ లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు,



# ప్రతిపాదనల పై క్షేత్ర స్థాయి పరిశీలన

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం రోజు " అర్బన్ చాలెంజ్ ఫండ్ " స్కీం అధికారి నగరంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. నగర సమగ్ర అభివృద్ధి నేపథ్యంలో విలీన గ్రామాల డివిజన్లైన రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారాంపూర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. సంబంధిత ప్రాంతాల అభివృద్ధి నేపథ్యంలో స్థానిక రోడ్లు, అంతర్గత డ్రైనేజీ లు, వరద నీటి కాలువలు, స్కైవాక్ నిర్మాణ ప్రదేశాలను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. వర్షాకాలంలో తలెత్తే వరద సమస్యలు, మురుగు నీటి పారుదల ఇబ్బందులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని డంపింగ్ యార్డును సందర్శించి పరిశీలించారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ పథకంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల వారిగా నగరంలో క్షేత్ర స్థాయిలో వాటి స్థితిగతులను తనిఖీ చేసి పరిశీలించారు. కేంద్ర అధికారి పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు కేంద్ర బృందానికి ప్రతిపాదనలపై సమగ్ర వివరాలను అందించారు. ట్రాఫిక్ నియంత్రణ, పాదచారుల భద్రత కోసం మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, లోతట్టు ప్రాంతాలలో వరద ముంపును నివారించేందుకు డ్రైనేజీల పునరుద్ధరణ, నూతన కాలువల నిర్మాణంకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనల పై క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేశారు. ఈ పర్యటనలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ దేవేంధర్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం ..

## పార్టీకి కార్యకర్తలే బలం.

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:

రాబోయే ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, మానకొండూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని టి పి సి సి ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ పథకాలు ధనికులకు మాత్రమే లబ్ది చెందేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కార్యకర్తలు ఇంటింటా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట కు కట్టుబడి 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నదన్నారు. మానకొండూరు మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. రాబోయే జెడ్పిటిసి ఎంపీపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధికమే ఎవరితో గెలిపించి మానకొండ గడ్డపై మూడు రంగుల జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి కాంగ్రెస్ పార్టీ కోసం ఏడేళ్లపాటు ఎంతో కృషి చేశారని, అలాగే రవీంద్ర చారి కృషివల్లే తాను ఎమ్మెల్యేగా గెలిచానని నా గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తను మర్చిపోను అన్నారు. కార్యకర్తలు స్ఫూర్తిని నింపుతూ పార్టీని విజయతీరాలకు చేర్చడంలో రవీంద్ర చారి సక్సెస్ అయ్యారని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలాంటి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల పైననే ఉందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రవీంద్ర చారికి ఇచ్చిన మాదిరిగానే నూతన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డికి కూడా సహకారం, తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కార్యకర్తలను కోరారు. నూతన అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహిస్తాన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, సర్పంచులు ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, మీస సత్యనారాయణ, పాకాల వందన రెడ్డి, అక్షయ శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, రెవిల్లి రాజలింగం, జీడీ శ్యాం, అనిల్ గౌడ్, సదానందం, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేష్, బోలబత్తుల ఆంజనేయులు, కానిగంటి రమేష్, రత్నాకర్, వంగల మధు, ఎనగంటి శ్రీకాంత్, బుర్ర శ్రీకాంత్, హరీష్, బొల్ల మురళీధర్, ముక్కెర సతీష్ కుమార్, కనకం కుమార్, కనకం అశోక్, బందెల మహేందర్, సహదేవ్, చలి కంటి సంపత్, చలిగంటి ఓదెలు, నల్లగొండ రాములు, ఎర్రల కవిత, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, కనకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## - సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ

ఇల్లందు అర్బన్, మే 17, ప్రభాతవార్త:



కేంద్రంలో అధికార బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ , పెంచినధరలను తగ్గించాలని ఆదివారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణపురం లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఎలాంటి ధరలు పెంచమని హామీలిచ్చి ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం డిజిల్, పెట్రోల్ పై మూడు రూపాయలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై ఆర్థికంగా కనిపారం మోపారని విమర్శించారు. పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల ఉద్యమ కార్యచరణ తీసుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం వలన సామాన్య రైతులు ప్రజలు కార్మికులు అన్ని రంగాల పై ఈ ఆర్థిక భారం పడుతుందని తెలియజేశారు. తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి ఎండి. రా సుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి, న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు కొప్పుల శ్రీనివాస్, కొండపల్లి శ్రీనివాస్, ఆర్. నరసింహా రావు, జి. వెంకట నరసయ్య, మండల వీరయ్య, గూల్ల సదయ్య, టి. లాలు, ఎస్. వెంకటస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న మెడికల్ షాపులు

ఇల్లందు, మే 17, ప్రభాతవార్త:



ఆన్లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలని, జీఎస్ఆర్ 817 నువ్వు సవరించాలని కోరుతూ ఈనెల 20న ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు మెడికల్ షాపులను బంద్ చేనున్నట్లు ఇల్లందు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుమర్తి లక్ష్మణ్ రావు, గంధం వెంకటేశ్వర్లు లు తెలిపారు. ఆదివారం స్థానిక కళాసి బస్తీలో గల ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్న మందుల షాపుల కోసం కార్పొరేట్లు ఇచ్చే భారీ డిస్కౌంట్లను అరికట్టాలని కోరారు. నకిలీ మందులను నివారించాలని, నాణ్యతలేని నకిలీ మందుల వ్యాప్తిని అందుకోవడానికి జిఎస్ఆర్ 220 ను ఉపసంహరించుకోవాలన్నారు. మెడికల్ షాపుల బంద్ వల్ల రోగులకు ఇబ్బందులు కలగవద్దని, ముందస్తుగా మందులను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. మెడికల్ షాపుల బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి జహీర్ అహ్మద్, మెడికల్ షాపుల యజమానులు తేలుకుంట్ల రజినీకాంత్, కొత్తూరి రామారావు, ధారావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు..

# పాపం మాజీ సర్పంచులు

## ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు

## అప్పులకు కూలి పనులకు వెళ్తున్న మాజీలు

కారేపల్లి మే 17 ప్రభాతవార్త

గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనిమండలంలో సర్పంచులు అప్పులు తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారిపోవడం, పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా బిల్లుల చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో తమ జీవితాలు అప్పులపాలై రోడ్డున పడుతున్నాయని మాజీ సర్పంచ్లు మండిపడుతున్నారు.ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, నేటికి బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని గోడు వెల్లబోసుకుంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో ప్రస్తుతం పనిచేస్తున్న సర్పంచులు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లింపులో తీవ్ర అభ్యంతరాలు పెడుతున్నట్లు సమాచారం.. మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎట్టి రజిని రామారావు తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో పంచాయతీలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశారు. అధికారుల ఆదేశాలతో పూర్తి చేసిన పనులకు సంబంధించి సుమారు ఆరు లక్షల పైగా ఇతరుల వద్ద నుంచి అప్పు తీసుకొచ్చి ప్రతి నెల వడ్డీ చెల్లిస్తున్నారు.2023 24 కు సంబంధించి బిల్లులు రావాల్సి ఉందని అన్నారు. వడ్డీలకిచ్చిన వ్యక్తులు ప్రతిరోజు తమ ఇళ్ల వద్దకు వచ్చి ఎప్పుడు బిల్లులు వస్తాయని ప్రశ్నిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలా ఉన్న గ్రామపంచాయతీ నూతన బిల్డింగుకు సుమారు 12 లక్షల రూపాయలు వేయడంతో నిర్మాణం పూర్తయిన బిల్లులు రాకపోవడంతో పెట్టుబడి పెట్టిన సంబంధిత కాంట్రాక్టర్ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందిప్రస్తుతం మాజీ సర్పంచ్ కుటుంబం రోజువారి కూలి పనులకు వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. అదేవిధంగా చిన్న గ్రామ పంచాయతీ అయినా చిన్న మడంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆదినారాయణ 2023 24 సంవత్సరాలకు సంబంధించి క్రిమిటోరియం ఇతర ఆరు పనులకు సంబంధించి సుమారు ఆరు లక్షల రూపాయల ఎంబి రికార్డు ఉన్న పెండింగ్ బిల్లుల కోసం ప్రతిరోజు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.ఇకపోతే భాగ్యనగర్ తండామాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత



బన్సీలాల్ కు మన ఊరు మన బడికి పూర్తిచేసిన పనులకు సుమారు ఆరు లక్షల రూపాయలు పెండింగ్ బిల్లు రావలసి ఉందని తెలిపారు. పెండింగ్ బిల్లులకు సంబంధించి ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ అడగ్గా 2023 24 సంబంధించి మండలంలో పెండింగ్ బిల్లులు సుమారు మూడు కోట్ల రూపాయలు పంచాయతీల ఎకౌంట్లో జమ యా అన్నారు. వాటికి సంబంధించి రికార్డుల పరిశీలనంతరం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడంపై ఆగ్రహం.

**కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు.నిమ్మల నాగేశ్వరరావు.**

ఏన్కూరు, మే 17, ప్రభాతవార్త :

దేశ వ్యాప్తంగా లీటరు పెట్రోల్..డీజిల్ ధరలను కేంద్రప్రభుత్వం భారీగా పెంచడంపై కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అ ధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరులో నిమ్మల నాగేశ్వరరావు విలేఖర్ల తో మాట్లాడుతూ..ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోలు..డీజిల్ రేట్ల ను పెంచకుండా ఆపారని..ఎన్నికల ఫలితాలు తర్వాత బీజేపీ..కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం అసలు రంగు బయట పడిం దని ఆయన మండిపడ్డారు.ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రం పెట్రోలు డీజిల్ ధరలను పెంచుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని..అవన్నీ పుకార్లు మాత్రమేనని వీటిని ప్రజలు నమ్మవద్దని ప్రకటించి..వాటినినిజం చేస్తూ ధరలను పెంచడం దయ్యాలు,వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ధరలు పెంచి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరో భారం మోపిందని ఆయన మండిపడ్డారు.సామాన్య ప్రజలను మోసం చేయడమే ల క్ష్యంగా బీజేపీ రాజకీయం సాగుతుందని ఆయన ధ్వజమెత్తారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ ము గియగానే సామాన్యుడి నడ్డి విరిచేలా అడ్డగోలుగా ధరలు పెంచిందని ఆయన



మండిపడ్డారు.ఇప్పటికే నిత్యవసర సరుకులు..గ్యాస్ కరెంటు ధరలతో సతమతమవుతున్న సామాన్యులపై ఈ పెంపు పెను భారంగా మారిందని ఆ యన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం సామాన్యుల జీవితాలతో చలగాటమాడుతుందని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు.చదువుకున్న యువత..సామాన్య ప్ర జలు బీజేపీ దోపిడీని గమనించాలన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆయన అ న్నారు.బీజేపీ అవలంబిస్తున్న ద్వంద వైఖరి..వారి విధానాలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎండ గడుతూనే ఉం టుందని ఆయన తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగి అన్ని వస్తువుల ధరలపై ప్రభావ ము పడుతుందని..చివరకు సామాన్యుడు తీవ్రంగా నష్టపోతాడని అన్నారు.సామాన్యులపై భారం పడకుండా పెం చిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలపై బగ్గుమన్న మాస్ లైన్ధరలను వెంటనే తగ్గించాలి

**రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా బండి భగీరథను కఠినంగా**

**శిక్షించాలిమాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్**

కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖండించారు.పెంచిన పెట్రో ల్,డీజిల్,గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ సెంటర్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చే యడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎన్నికలకు ముందు వాటి ధరలు పెంచమని ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఎన్నికల సభలలో చెప్పారని,ఎన్నికల ఫలితాల తడి ఆరక ముందే పెట్రోల్,డీజిల్ ధరలను 3 రూ పాయలు పెంచారని,గ్యాస్ పై బాదుడు బాదారని అన్నారు.దాని వలన భారమే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని,రానున్న కాలంలో తీవ్ర సంక్షోభం రానున్నదని హెచ్చరికలు వస్తున్నాయని తెలిపారు.నిరుద్యోగం పెరుగు తుందని,ఉపాధి మీద దెబ్బ తగులుతు న్నదని,సామాన్యులు,మధ్య తరగతి ఇప్పటికే రాబడి, పెరిగే ఖర్చులతో నలిగి పోతున్నారని అన్నారు.రానున్న కాలంలో మరింత గడ్డు కాలం ను ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.మోడీ పైకి తియ్యటి మాటలు చెపుతూ.. కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ప్రజల నడ్డి విరగ్గొట్టుతున్నాడని ఆరోపించారు.ఇచ్చే మాటకు, చేసే చేతకు పొంతన లేదని, ధర్మం, దేశం కోసం అంటూ,మరోవైపు ప్రజల మధ్య విభజన తీసుక వస్తున్నాని ధ్వజమెత్తారు.మాట తప్పి పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధర పెంపును ప్రజలందరూ ఖండించాలని అన్నారు.మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బండి సాయి భగీరథను కఠినంగా శిక్షి ంచాలని డి మాండ్ చేశారు.దేశంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలని,కేంద్ర మంత్రి కొ డుకైన మాత్రాన విచారణ,బెయిల్ పేరుతో కాలయాపన చేయకుండా కేసును నీరు కార్చకుండా తండ్రి అధికారాన్ని ఓదాని అ డ్డు పెట్టుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు,కోర్టు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితున్ని వెంటనే కఠినంగా శిక్షి ంచాలని,బాధ్యురాలికి న్యాయం జరగాలని కోరారు.ఇలాంటి ఘటనలు భవి ష్యత్తులో తల ఎత్తకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని,నిందితుని తండ్రి రాజీనామా చేయాలని,లేని యెడల మో డీ ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పెంచిన ధరలను ఉపసంహించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ లక్ష్మి, సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్,సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్,మండల నాయకులు బిక్కసాని భాస్కర్, వడ్డే వెంకటేశ్వర్లు,చల్లా రాజు,దాస్, ప్రణ య్,లక్ష్మి ,రాము,చరణ్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యా విజయోత్సవం

**పదవ తరగతి మండల టాపర్ లకు ఘన సన్మానం**

**విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం**

**విద్యారంగంలో రాణింపుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు**

**విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో ఎంఈఓ జి.వెంకట్**

కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో విద్యా విజయోత్సవ కార్యక్రమం ను ఆదివారం ఘనంగా ని ర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చివరి రోజు విద్యా విజ యోత్సవం ను ఎంఈఓ జి.వెంకట్ ఆధ్వర్యంలో పండుగ



వాతావరణం లో నిర్వహించడం జరిగింది.మండలం లో పదవ తరగతి టాపర్ విద్యార్థులను కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించడం జరిగింది.అదే విధంగా రాష్ట్ర స్థాయిలో నిర్వ హించిన సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కూడా మెమొంటో అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.మండల టాపర్ లను అభినందించారు.మండ లం లో ప్రథమ స్థానం ఆర్.అవంతిక - 563/600, ద్వితీయ స్థానం డి.వైశాలి - 560/600,తృతీయ స్థానం - ఎం.రాజే శ్వరి - 554/ 600 సాధించటం ప్రశంస నీయమన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి.జ్యోతి,గోవింద్రాల ప్రధానోపాధ్యాయులు సత్యం,ఉపాధ్యాయులు, ఐ.ఈ.ఆర్.పీ,విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సి.ఆర్.పి లు రమేష్,చందు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.

# తక్షణమే రోడ్డు పనులు నిలిపివేయాలి రైతుల డిమాండ్

వైరా రూరల్ మే 17 (ప్రభాతవార్త)

వైరా మండలం పూసలపాడు గ్రామంలో రైతుల పంట పొలాల్లో నూతనంగా ప్రారంభం చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానిక రైతుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ స్నానాల లక్ష్మీ ్మపురం గ్రామం నుండి పూసలపాడు గ్రామం వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న బీటి రహదారిని నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు సొంతంగా నిర్మాణం చేసుకున్న రోడ్డును 50 అడుగులు వెడల్పు రహదారిగా మార్చటాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రహదారి ప్రాంతంలో నిరుపేద రైతులే ఎక్కువగా ఉన్నారని 50 అడుగుల రహదారి వలన పేదల భూములు సర్వస్వం కోల్పోయే ప్రమాదం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# జేవిఆర్ కళాశాలలో ముగిసిన విద్యావారోత్సవాలు

**- హాజరైన డాక్టర్ మట్ట, మున్సిపల్ చైర్ పర్సన్...**

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగాప్రారంభించినప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగాలో జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యా వారోత్సవాల ముగింపు సమావేశాన్ని ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ డా ఎన్ గోపి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ సిపిడిసి కన్వీనర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొని కళాశాల అభివృద్ధిలో ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎండి రెహానా కమల్ పాషా మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి ఇప్పటికే విద్యార్థినీ విద్యార్థుల కొరకు రూ 37 లక్షలతో టాయిలెట్స్ కట్టించామని రాబోయే రోజులలో కళాశాల ముందు భాగంలో ఉన్న సిసి రోడ్డు మధ్యభాగంలోఉద్యానవనాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైస్ చైర్ పర్సన్ బొంతుసుమలతమాట్లాడుతూ విద్యార్థులు చదువులలో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో




ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ ప్రముఖులు మహమ్మద్ కమల్ పాషా, పింగళి శామ్యూల్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# డాక్టర్ మట్ట మాతృమూర్తి ఆరోగ్యం జయంతి వేడుకలు..

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త:**



రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాతృమూర్తి మాజీ ఎంపీపీ, చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు, స్వర్గీయ డాక్టర్ మట్టా ఆరోగ్యం జయంతి వేడుకల ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నివాసంలోఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట ఆరోగ్యం చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్పాషా, కాంగ్రెస్ నాయకులు దొడ్డశ్రీనివాసరావు,



మహమ్మద్ కమల్ పాషా, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డ్రైనేజీ ఆడిటోరియం పనులు పరిశీలించిన డాక్టర్ మట్ట....సత్తుపల్లి మున్సిపాలిటీలోని 21 వ వార్డు ఏం సూర్ రోడ్ లోని, మూడో వార్డు జె.వి.ఆర్ ఐటిఐ వీధుల్లోని డ్రైనేజీ సమస్యతోప్రజలుఎదుర్కొంటున్న తీరును, ప్రధాన రహదారి పక్కన నిర్మాణాలు జరుగుతున్న ఆడిటోరియం పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు లు ఆదివారం పరిశీలించారు. పై వార్డ్ లోని సైడ్ డ్రైన్స్ లో ఉన్నటువంటి మురుగునీరు చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాల్సింది గా మున్సిపల్ పాలకవర్గాన్ని డాక్టర్ మట్టా దయానం సూచించారు. ఆటోరియం పనులు కూడా వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను కోరారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, నాగళ్ళ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# సంచార జీవులకు ఆవాసంగా మారిన కంపోస్ట్ షెడ్లు

**కల్లూరు, మే 17, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో ఉన్న కంపోస్ట్ షెడ్లు సంచార జీవులకు ఆవాసంగా మారాయి. వాటిలో తడి చెత్త పొడి చెత్త ఎరువులుగా మార్చి ఆదాయంగా మార్చేందుకు ఏర్పాటు చేసుకున్న కంపోస్ట్ షెడ్డులు ఇతర జిల్లాల నుంచి వచ్చిన గొర్రెల కాపర్లు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సుబాబులు, జామాయిల్ చెట్లు నరికేందుకు వచ్చిన కూలీలు ,ఇతర సంచార జీవులు ఊరు బయట ఉన్న షెడ్డులను ఆవాసంగా మార్చుకున్నారు. గ్రామపంచాయతీ వారు నిర్వహణ సక్రమంగా లేనందున అవి ఖాళీగా ఉంటున్నందున వాటిని ఆవాసంగా మార్చుకున్నారు. నివాసయోగ్యంగా అనుకూలంగా ఉండుటవలన కొన్ని రోజులు పాటు అక్కడనే ఉంటూ మరో ప్రాంతానికి మకాం మార్చుకుంటున్నారు. ఇవి నిరుపయోగంగా ఉండటం వలన నివాసంగా మారిపోయాయి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో ఇదే పరిస్థితి గా ఉంది. వారికి



నివాసయోగ్యంగా పంచాయతీ వారికి నిరుపయోగంగా మారాయి . మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 23 గ్రామపంచాయతీ లలో కంపోస్ట్ షెడ్డులు నిరుపయోగంగా మారడంతో వారికి సంచార జీవులకు ఆవాసంగా మారాయి. లక్షలాది రూపాయలతో నిర్మించిన నిర్మాణాలు నిర్వహణలో నిరక్ష ్యంగా ఉండటంతో నిరుపయోగంగా మారడంతో సంచార జీవులకు ఆవాసంగా మారాయి. ఆదాయం కోసం నిర్మించిన గత ప్రభుత్వం నేడు అవి పాలకులు ,అధికారులు నిరుపయోగంగా మార్చారు.

# పదేళ్ల వేడుకలో సీనియర్ అసిస్టెంట్లు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం...

**రుద్రంపూర్, మే 17 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ ఏరియాలో ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న, జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు విజయవంతంగా సీనియర్ అసిస్టెంట్ స్థాయికి చేరుకుని 2016 నుండి 2026 వరకు పదేళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్పొరేట్ ఏరియాలో పనిచేస్తున్న 2016 బ్యాచ్ ఉద్యోగులందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం కొత్తగూడెం ఆఫీసర్స్ క్లబ్లో ఘనంగా నిర్వహించడం



జరిగింది. ఈ సందర్భంగా సహోద్యోగులు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అ ది. ం ో వి ా ం చా ల ని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్స్ గా కాకటి రాజేష్, జక్కుల రంజిత్ కుమార్, కరుణాకర్ రెడ్డి, బోడ రాజేంద్రప్రసాద్, రాజ్ తిలక్, పోలంపల్లి నరేష్, గోపి, శేఖర్, శ్రీ దివ్య, ప్రత్యూష, నవ్య భవాని నిర్వహించారు.

# జిల్లా మహిళా సమాఖ్య సహాయ కార్యదర్శిగా కాసింబి ఎన్నిక...

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :**



భారత జాతీయ మహిళా సమైక్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలు వైరా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ అనంతరం ఖమ్మంభారత జాతీయ మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శిగా సత్తుపల్లి పట్టణానికి చెందిన షేక్ ఖాసింబిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నాయకులు నిమ్మటూరు రామకృష్ణ ఆదివారం తెలిపారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా షేక్ రహీమున్నీసా. పూచి. సీత. మహాదేవ లక్షి ్మ,తోపాటు తల్లాడ మండలం పిన్నపాక గ్రామానికి చెందిన తాళ్లూరు లక్షి ్మ,వీరిని మహాసభలో జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నిక పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తుపల్లి పట్టణ మండల నాయకులు హర్షం ప్రకటించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులు

**కల్లూరు, మే 17, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలలకు కల్లూరు, శాంతినగర్ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల హెచ్ డబ్ల్యు విద్యార్థులు ఎంపికయ్యారు. ఖమ్మంపాటి మహన్య (శాంతినగర్) కాకటి లక్షి ్మ ప్రసన్న, శాంతినగర్ ఈ విద్యార్థులు ఇద్దరూ కూడాను హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. వీరి ఎంపికల పట్ల కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత ప్రధానోపాధ్యాయురాలు మాధురి సహోపాధ్యాయులు గుర్రాల సుధీర్, శాంతినగర్ డెవలప్మెంట్ కమిటీ పెద్దలు క్రీడారంగా నిపుణులు డివైస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి. స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీర రాఘవయ్య. స్టేడియం కోచ్ టీ గౌతమ్, ఎన్ గోపాల్, జి శ్రీనివాస్, ఫిజికల్ ట్రైనర్ ఎన్. నాగబాబు, కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామదర్శికులు క్రీడా శిక్షణకు తోడ్పాటు అందించి రాష్ట్రస్థాయిలో జరిగినటువంటి పోటీలలో పాల్గొని ఈనెల 13 14 తారీకులలో హకీంపేట క్రీడా పాఠశాల ఎంపికలను అడ్మిషన్ పొందటానికి వెళుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, చిన్నారులు అందరూ అభినందించి ఆశీర్వదించారు.

# కాటంనేని వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన తుమ్మల యుగంధర్

**కల్లూరు, మే 17, ప్రభాతవార్త:** కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ఆదివారం జరిగిన కీ.శే. కాటంనేని వెంకటేశ్వర్లు దశ దినకర్మకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ హాజరై, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్.భాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందరావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, టీడీపీ నాయకులు జాస్తి శ్రీనివాస్, చంద్రు పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# వేసవి దుక్కులతో..లాభాలు మెండు

**చీడ పీడల నివారణ.**

**దుక్కులతో వర్షపు నీరు లోతుకు చేరే అవకాశం.**

**భూసార పరీక్షలు కీలకం.**

**సాగుకు ముందస్తు ప్రణాళిక అవసరం.**

**వేసవిలో దుక్కులు దున్నడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి.**

**పంటల ఉత్పత్తి పెరగడంతో పాటు చీడ..పీడ ల బెడద ఉండదు.**

**అంతే కాకుండా లోతు దుక్కుల వల్ల వర్షపు నీరు లోతుగా వెళ్లి పంటలకు ఉపయోగకరంగా ఉం టుంది.**

**సాగుకు ముందస్తు ప్రణాళికలు అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.**

*ఏన్కూరు,మే17, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతాంగం ఇప్పటి నుంచే సాగుకు సన్నాహాలు చేసుకుంటుంది.అయితే ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తే అధిక దిగుబడులు,మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుంది.భూసార ప రీక్షలు,వేసవి దుక్కులు,చేను చదును,విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,ఎరువుల వాడకం,పంటకు అనుగుణంగా భూ మిని సిద్ధం చేయడం,తదితర ప్రణాళికలను ముందస్తుగా తయారు చేసుకుంటే పంట పండించడానికి అదే మంచి మందు అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.తొలకరి వర్షాలు పడే వరకు వేచి చూసి ఖరీ ఫ్ పనులు ప్రారంభించుకునే కంటే ముందు నుంచే సాగుకు సన్నద్ధమైతే సాగులో అధిక దిగుబడులు సాధించవ చ్చు.

**మొదళ్లను భూమిలో కలపడం**

.ఏటా పత్తి పంట దిగుబడి అనంతరం పత్తి చెట్ల మొదళ్లను కుప్పగా వేసి రైతులు తగలబెడుతుంటారు.దీని ద్వారా సమయం వృధా కావడమే కాకుండా ఎటువంటి లాభం లేకుండా పోతుంది.ఒక్కొక్క కర్రను పీకేస్తుంటారు.దీని కోస ము కూలీలను సైతం పెడుతుంటారు.అయితే కూలీల సమస్య లేకుండా పత్తి మొదలు వృధా కాకుండా చేయడా నికి రోటవేటర్ సహాయంతో భూమిలో తేమ ఉన్నప్పుడు కలియదున్నాలి.తరువాత మరోసారి రోటవేటర్ తో దు న్నాలి.ఇలా చేస్తే భూసారం పెరగడమే కాకుండా పత్తి పంటకు కావలసిన కృత్రిమ ఎరువులను తగ్గించవచ్చు.

**వేసవి దుక్కులు కీలకం.**

ఖరీఫ్ సాగుకు ముందు నుంచే పంట పొలాలను చదును చేసుకుని నెల రోజులు ముందు వేసవి దుక్కులు దున్ను కోవాలి.తొలకరికి ముందే పంట విత్తు కోవడానికి భూములను సిద్ధం చేసుకోవాలి.వర్షాలకు ముందే విత్తుకోవడానికి భూములను తయారు చేసుకోవాలి.పంట కోతల తరువాత భూమిని వృధాగా వదిలేయకుండా వేసవిలో దుక్కి దు న్నినట్లయితే చీడపీడలను కొంత వరకు నివారించవచ్చు.నేలను లోతుగా దున్నడంతో కొంత తేమలో ఉన్న కీటకా లు నశిస్తాయి.అడపా దడపా కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకొని భూమిని దున్నుకోవాలి.ఈ వర్షాలతో లోతుగా దున్నడం మూలంగా వరుస వరసకు మధ్యలో వర్షపు నీరు నిలిచి భూములోకి చేరుతుంది.మొదటిసారి దుక్కులు దున్నిన తర్వాత..రెండోసారి దున్నే ముందు పశువుల ఎరువు,వర్మి కంపోస్టు గాని,వ్యవసాయ శాఖ అధి కారులు సూచించిన చెరువు మట్టిని పొలంలో వేసుకోవాలి.దీంతో పంట దిగుబడి సామర్థం పెరుగుతుంది.సేంద్రి య ఎరువులను అందించడం ద్వారా సూక్ష్మ పోషక లోపాలను నివారించవచ్చు.

**లోతు దుక్కులతో మేలు.**

లోతు దుక్కులు దున్నడం చాలా ఉపయోగం.35..40 సెంటీమీటర్ల లోతుగా దుక్కి చేయడం వలన భూమిలో గట్టి పొర పగిలి నేల బాగా గుల్లబారుతుంది.వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది.ఇంకిన నీరు భూమిలో నిల్వ ఉండ డం వలన పంట వేర్లు లోపల పొరల్లో పెరిగి ఎక్కువ నీటిని,పోషక పదార్థములను గ్రహించడానికి వీలవుతుంది.లో తు దుక్కున ప్రభావం 2..3 సంవత్సరాల వరకు ఉండడంతో పంటల దిగుబడులకు భూములు అనుకూలంగా ఉం టాయి.

**భూసార పరీక్షలు.**

మనిషి లో వ్యాధి నిర్ధారణకు ఏ విధంగానైతే రక్తమూత్ర పరీక్షలు అవసరమో,అదే విధంగా పంటకు కూడా భూ సార పరీక్షలు అవసరమే.భూసార పరీక్షకు ముందు మట్టి నమూనాలు సరియైన పద్ధతిలో తీసుకోవాలి.భూము ల సారం ఎంతవరకు ఉంది.ఎలాంటి విత్తనాలు,ఎంత మోతాదులో ఎరువులను వాడాలి అనేది తెలుసుకోవడానికి భూసార పరీక్షలు కీలకం.భూసార పరీక్షలపై ప్రభుత్వం విస్తృత ప్రచారం చేస్తూ రైతులకు అవగాహన కూడా కల్పి స్తుంది.భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే పంటలు విత్తుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తు న్నారు.భూసార పరీక్షల ద్వారా భూమిలో సూక్ష్మ,స్థూల పోషకాల లోపాలు,మోతాదు పద్ధతిలో ఎరువుల వాడకం ద్వారా అదనపు ఖర్చులు తగ్గించుకునే వీలుంది.భూమిలో భాస్వరం వినియోగాన్ని బట్టి పంటలను ఎంపిక చేసుకో వాలి.ఆధునిక యంత్రాల వినియోగం,సాంకేతిక పరిజ్ఞానం పాటించడం వలన ఎక్కువ దిగుబడులు సాధించుకోవ చ్చు.ఇలాంటి పద్ధతులు పాటించకుండా రూ.వేలల్లో పెట్టుబడులు పెడుతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.ఇ సుక నేలలు, బంక మట్టి నేలలు,రేగడి నేలలు,నీరు నిలిచే నేలలు తదితర నేలలకు అనుగుణంగా పంట విత్తుకోవ డంతో ఆశించిన దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

**సేంద్రియ ఎరువుల వాడకం.**

సేంద్రియ ఎరువులు నేలలో కుళ్లి ఖనిజ పొరలను అభివృద్ధి చేసి పంటకు అవసరమైన స్థూల, సూక్ష్మ పోషకాలను అందిస్తాయి.రసాయనిక,భౌతిక,జీవ గుణాలపై ప్రభావం చూపిస్తాయి.సేంద్రియ ఎరువుల్లో పశువులు,కోళ్లు,గొర్రెలు, వానపాముల ఎరువులను వేసి భూమిలో కలియదున్నాలి.సేంద్రియ పదార్థం వేయడం వలన భూమి గట్టి పడకుం డా గుల్లగా ఉంటుంది.నీరు బాగా ఇంకడం వలన భూమిలో తేమ గణనీయంగా పెరిగి విత్తనం బాగా మొలకెత్తు తుంది.

**సాలుకు అడ్డంగా దున్నడం.**

సాలుకు అడ్డంగా సేద్యం చేస్తే నీటి సంరక్షణ పెరుగుతుంది.విత్తనం వేయడం,అంతర కృషి చేయడం వలన వర్షపు నీరు వాలుగా ఉన్న వైపు వెళ్లే అవకాశం ఉండదు.నీటి వేగం తగ్గి భూమిలోకి ఇంకడానికి అవకాశం కలుగుతుంది. ఎక్కువ నీరు భూమిలోకి ఇంకడం వల్ల తేమ శాతం పెరిగి అధిక దిగుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ప్రణాళికతో సాగు చేయాలి.**

**నరసింహారావు.**



మండల వ్యవసాయ శాఖ అధికారి ఏన్కూరు.రైతులు ప్రణాళికతో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించుకోవచ్చు. వేసవిలో భూములను లోతుగా దున్నుకోవ డం వలన భూమిలోని పంటలను నాశనం చేసే క్రిములు చనిపోతాయి.ఖరీఫ్ కు ప్రారంభానికి రెండు నెలల ముం దు నుంచే వేసవి దుక్కులు దున్నుకోవాలి. కొంతమంది రైతులు వానకాలం సమీపించే వరకు పంటలను ఉంచుతా రు.వేసవి దుక్కులు దున్నడం లేదు.దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది.విత్తనాలు ఎంపిక,సేంద్రియ ఎరువుల వాడ కం అవసరం,వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు,సలహాలు పాటిస్తూ పంటల సాగు చేసి అధిక దిగుబడులు సాధించుకోవాలి.






## విద్యార్థులు లక్ష్య సాధనతో ఉన్నత స్థాయికి ఎదగాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

*నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:*

విద్యార్థులు లక్ష ్య సాధనతో ఉన్నత స్థాయికి ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల



సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని మండల మానవ వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025 2026 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నేలకొండపల్లి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి చిట్టెంశెట్టి మహేష్ (564 మార్కులు), ద్వితీయ స్థానం సాధించిన సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని పి. ఉషశ్రీ (556 మార్కులు), తృతీయ స్థానం సాధించిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని కె .జెస్సికా లను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. రమేష్, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని నేహా

**విద్యార్థిని నేహను సన్మానిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం**

*నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గువ్వలగూడెం గ్రామానికి చెందిన విద్యార్థిని పొలిశెట్టి నేహ రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం సాధించారు. గత ఏడాది అక్టోబర్ 10 పదవ తేదీన జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్, మానసిక ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం పై సామాజిక మాద్యమాల ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో నేహా పాల్గొని రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి అవార్డు బహుమతి పాటు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని పొలిశెట్టి నేహ ను నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, అధ్యాపక బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జెడ్.మార్జియనా, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# బూర్గంపహాడ్‌లో మండల అధ్యక్షుల నియామకంపై ఉత్కంఠ

**- సామాజిక సమతుల్యత, అనుభవానికి ప్రాధాన్యత ఇవ్వాలంటున్న కార్యకర్తలు**

**- అధికార - ప్రతిపక్ష పార్టీల్లో పోటీ హోరాహోరీ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండలంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మండల అధ్యక్షుల నియామక ప్రక్రియ రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసే సమర్థులైన నాయకులకు బాధ్యతలు అప్పగించాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కోరుతున్నారు. ఇరు పార్టీల్లోనూ పదవుల కోసం పోటీ తీవ్ర స్థాయిలో కొనసాగుతుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి.మండల అధ్యక్షుల నియామకంలో పార్టీ అధిష్టానాలు సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత, క్షేత్రస్థాయి అనుభవం, ప్రజల్లో ఆదరణ వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటాయని కార్యకర్తలు భావిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ సమతుల్యత పాటించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతిపక్ష టీఆర్ఎస్‌లో మండల అధ్యక్ష పదవికి పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీకి విధేయులైన నాయకులకు అవకాశం కల్పిస్తారా? లేక వర్గపోరుకు తావిస్తూ కొత్త సమీకరణాలకు తెరలేపుతారా? అనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఏ సామాజిక వర్గానికి అధిష్టానం పెద్దపీట వేస్తుందోనన్న ఉత్కంఠ కార్యకర్తల్లో కనిపిస్తోంది.ఇక అధికార పార్టీలో ఇప్పటికే మండల అధ్యక్షుల ఎంపికకు సంబంధించి పలువురు నేతల పేర్లు అధిష్టానానికి పంపినట్లు సమాచారం. వారిలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, ప్రజల్లో మమేకమైన నాయకులకు అవకాశం దక్కుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. అధికార పార్టీలో అంతర్గత వర్గపోరు ఉన్నప్పటికీ, తుది నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని నాయకులు భావిస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి



పనిచేస్తున్న సీనియర్ నాయకుల సేవలను గుర్తించాలని కార్యకర్తలు కోరుతున్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారు.అలాగే యువ నాయకత్వానికి అవకాశం కల్పిస్తే పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో కష్టపడుతున్న యువతను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో పార్టీ మరింత బలపడుతుందని అంటున్నారు.సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, లక్ష్మీ ్మపురం, మోరంపల్లి బంజర వంటి ప్రధాన గ్రామపంచాయతీలకు చెందిన పలువురు నాయకుల పేర్లు మండల అధ్యక్ష పదవుల కోసం వినిపిస్తున్నాయి. ప్రజల్లో మమేకమైన, అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగిన నాయకుల మధ్య పోటీ కొనసాగుతోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.పార్టీ అధిష్టానాలు అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి సమర్థులైన నాయకులను ఎంపిక చేస్తాయని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి కానున్న నేపథ్యంలో రాజకీయంగా బూర్గంపహాడ్ మండలం మరింత హాట్‌టాపిక్‌గా మారింది.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు

ఖమ్మం విద్యా విభాగం మే 17, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ఏడవ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌సీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం ఖమ్మం అర్బన్ ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ ఎం ఈ ఓ శైలజ మండల టాపర్స్‌కు నగదు బహుమతులు అందజేయడం జరిగింది.కే. హాసిని - 578 మార్కులు, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని, మండలంలో ప్రథమ స్థానం సాధించినందుకు 5000 రూపాయల నగదు బహుమతి అందజేయడం జరిగింది... బి. రేవతి - 574 మార్కులు, ఎం ఎస్ సి జిహెచ్ఎస్ కాలనీ విద్యార్థిని, 3,000 నగదు బహుమతి అందజేయడం జరిగింది... కే. నాగసాయి - 572 మార్కులు, జెడ్‌పీహెచ్ఎస్ బల్లెపల్లి విద్యార్థి కి ..2,000 నగదు బహుమతి.. ఖమ్మం అర్బన్‌లోని 22 పాఠశాలలలో 23 మంది టాపర్ విద్యార్థులకు ఒక్కొక్కరికి ..500 చొప్పున నగదు బహుమతి అందజేయడం జరిగింది... భవిత నయాబజార్




పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ప్రథమ స్థానం సాధించినందుకు, వారికి ఈరోజు ఒక్కొక్కరికి ..500 చొప్పున నగదు బహుమతులు అందజేసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

**- గిరిజన సంక్షేమం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి**

**- అర్హత, ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు మే 21 లోగా దరఖాస్తులు సమర్పించాలి**

ఖమ్మం, మే 17, ప్రభాతవార్త:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో 2 నుండి 4 నెలల పాటు వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు, ఇట్టి అవకాశాన్ని ఖమ్మం జిల్లా పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, బ్యూటీ తెరపిస్ట్, సిఆర్ఎం డొమెస్టిక్ నాన్ వాయిస్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్ కోర్సులను భద్రాచలంలోని గిరిజన భవన్ ప్రక్కన ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ అందించనున్నట్లు, టైలరింగ్ కోర్సు కు 9వ తరగతి ఆపైన అర్హత, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కొరకు ఇంటర్మీడియట్, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.అలాగే గెస్ట్ సర్వీస్ అసోసియేట్, గోట్/షీప్ ఫార్మర్, వేర్హౌస్ అసోసియేట్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ కోర్సులను ఇల్లందు సుదిమల్ల యూత్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ అందించ నున్నట్లు, గోట్/షీప్ ఫార్మర్ కొరకు 8వ తరగతి ఆపైన అర్హత, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించబడు తుందని, అర్హత గల 18 నుండి 35 సంవత్సరాలు గల గిరిజన యువతీ, యువకులు ఆధార్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ కార్యాలయం (ఎస్ 30)లో మే 21 లోగా తమ దరఖాస్తును సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి ఆ ప్రకటనలో తెలిపారు.

# మానవ జన్మ మహా గొప్పది

**- సనాతన ధర్మాన్ని కాపాడండి...**

**- హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ అనగానంద భారతి స్వామి**

**- కాషాయ మయమైన సత్తుపల్లి**

**- వందలాది బైక్లతో భారీ శోభాయాత్ర...**

సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :




హిందూ సమ్మేళనంతో సత్తుపల్లి పట్టణం భక్తి పారావస్యంతో మునిగిపోయింది. వేలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులతో సత్తుపల్లి పట్టణ వీధులు జనసంద్రమయ్యాయి. జైశ్రీరామ్.. జై జై శ్రీరామ్ అనే నినాదాలతో సత్తుపల్లి పట్టణం మార్మోగింది. వందలాది బైకులతో కాషాయాలు జెండాలు ధరించి భారీ శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలవగా కాసాయి జెండాలు శ్రీరాముడు చిత్రపటాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. ఈ శోభాయాత్ర చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.డీజే లు, భజనలు, నినాదాల మధ్య సాగిన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా మహిళలు యువకులు చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను సాటి చెప్పుతూ మెట్ట ఆంజనేయస్వామి సమీపంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళన సమావేశం వేదిక వరకు ఈ శోభాయాత్ర ర్యాలీ కొనసాగింది. సృష్టిలో మానవ జన్మకు మించింది లేదు... అనగానంద స్వామి ఈ సృష్టిలో భగవంతుడు ఎన్నో కోట్లాది జీవరాశులను కల్పించినప్పటికీ అన్నిటికీ మించింది మానవ జన్మ అని ఈ జన్మను సార్ధకత చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏలూరు జిల్లా కామయ్యపాలెం దత్త సాయి ఆశ్రమం శ్రీశ్రీశ్రీ అనగానంద భారతి స్వామి అన్నారు. రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం సమావేశానికి ముఖ్యఅతిథిగా కామయ్యపాలెం దత్త సాయి ఆశ్రమం శ్రీశ్రీశ్రీ అనగానంద భారతి స్వామి హాజరై హిందూ సనాతన ధర్మం, ఆధ్యాత్మిక పద్ధతులు, హిందూ ఐకమత్యం, పురాణ గాథలు, చిన్నతనం నుండి పిల్లల్లో సనాతన ధర్మం హిందూ ఐకమత్యం, మంచి అలవాట్లతో జీవించే విధానం హిందూ సాంప్రదాయాలు తదితర ఎన్నో విషయాలు గురించి స్వామీజీ సమ్మేళనంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానవీయ శ్రీ పనిభట్ల రాజేశ్వరరావు, పట్టణ ప్రముఖులు హిందూవేత్త, కొత్తూరు ప్రభాకర్ రావు, వేదికపై ఆసీనులయ్యారు. ఈ హిందూ సమ్మేళనానికి సత్తుపల్లి పట్టణముతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా, పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు పెద్దలు హాజరై సనాతన హిందూ ధర్మంపై ఉన్న మమకారాన్ని సాటి చెప్పారు.



# మద్యపాన నిషేధంపై ప్రజలు తీర్మానం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాశీనగరం గ్రామపంచాయతీ లో మద్యపాన నిషేధం అమలు చేయాలని కాశీనగరం గ్రామస్తులు ఆదివారం తీర్మానించి తీర్మాన పత్రాన్ని సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావుకు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ వారితో మాట్లాడుతూ మద్యపాన నిషేధానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.